


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక




సంపుటి: 5 సంచిక: 53, పేజీలు - 08

ఆదివారం, జులై 27, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

## నితీశ్‌కు మద్దతిచ్చినందుకు బాధ పడ్తున్నా

### - కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ సంచలనం



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌పై కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నితీశ్ కుమార్‌కు మద్దతు తెలిపినందుకు చింతిస్తున్నానని ఆయన వ్యాఖ్యానించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు సొంత పార్టీ నుంచే నితీశ్ కుమార్‌పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల బీహార్‌లో హెూంగార్డు నియామక పరీక్ష రాసేందుకు వచ్చిన ఒక విద్యార్థిని స్పృహ తప్పి పడిపోగా, అంబులెన్స్‌లో ఆమెపై అత్యాచారం జరిగిన ఘటనపై చిరాగ్ పాశ్వాన్ స్పందిస్తూ, నేరస్థుల ముందు బీహార్

2లో..

## గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు ప్రమాణం




పనాజీ (ప్రశ్న న్యూస్) గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు శనివారం ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, మంత్రి వర్గ సభ్యుల సమక్షంలో బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఆయనతో ప్రమాణం చేయించారు. ఉదయం 11.30 గంటలకు రాజ్‌భవన్ బంగ్లా దర్బార్

2లో..

## ముంబై-పుణే హైవేపై ట్రక్కు బీభత్సం

### - 20 కార్లు నుజ్జునుజ్జు



ముంబై (ప్రశ్న న్యూస్) ముంబై-పూణె ఎక్స్‌ప్రెస్‌వేపై శుక్రవారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కనీసం 19 మందికి గాయాలయ్యాయి. రాయ్‌గఢ్ జిల్లాలోని ఖోపోలి సమీపంలో ఒక కంటైనర్ ట్రక్కు అదుపుతప్పి దాదాపు 20 కార్లను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది. గాయపడిన వారందరినీ వెంటనే నవీ ముంబైలోని వివిధ

2లో..

## తెలంగాణకు కొత్త నాయకత్వం అవసరం

### - జాగృతి మరింత విస్తృత పరుస్తామన్న కవిత

- తెలంగాణ యాసను హేళన చేసిన వ్యక్తికి నంది అవార్డు ఇవ్వడాన్ని నిరసించామని వెల్లడి
- కాలానుగుణంగా తెలంగాణ జాగృతి తన పంథాను మార్చుకుందన్న కవిత
- నేర్చుకుంటూ, మార్చుకుంటూ వెళ్లే వాడే నాయకుడు అవుతాడన్న కవిత





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ జాగృతి సంస్థ తెలంగాణలో చురుకైన నాయకత్వాన్ని తీర్చిదిద్దుతుందని, తెలంగాణలో కొత్త నాయకత్వాన్ని పెంపొందించాలనుకుంటున్నామని ఆ సంస్థ అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ లో "లీడర్" పేరిట నిర్వహించిన రాజకీయ శిక్షణ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలకోపన్యాసం చేశారు. కాలానుగుణంగా తెలంగాణ జాగృతి తన పంథాను మార్చుకుందని, ఎప్పుడు కూడా కొత్తగా, నవీనంగా ఉంటేనే సంస్థలు బ్రతుకుతాయని వివరించారు. లీడర్ అంటే కేవలం సర్పంచ్, ఎమ్మెల్యే, ఎంపీ, సీఎం మాత్రమే కాదని, ఈ సమాజంలో

2లో..

# తెలంగాణ రాజకీయాల్లో బీసీ వర్సెస్ బనకచర్ల

- తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి - కాంగ్రెస్ బీసీ అస్త్రం, బీజేపీ కౌంటర్ అటాక్
- బీఆర్ఎస్ వ్యూహం ఏమిటి.?




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నాయి. హైకోర్టు ఆదేశాలతో కచ్చితంగా ఎన్నికలు జరపాల్సిన పరిస్థితి ఏర్పడింది. అందుకే అస్త్రశస్త్రాలతో పార్టీలు లోకల్ బాడీ ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. పార్టీలకు ఆయువుపట్టుగా భావించే ఈ ఎన్నికల్లో పైచేయి సాధించేందుకు ఎత్తుకుపైఎత్తులు వేస్తున్నాయి. ఈ క్రమంలో పార్టీలు రెండు అజెండాలతో ముందుకు వెళ్తున్నాయి.

### కాంగ్రెస్ చేతిలో రెండు అస్త్రాలు

అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ అజెండా ఎత్తుకొని తెలంగాణంలో అధికారాన్ని చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ భిన్నమైన వ్యూహాలతో వెళ్తోంది. ఇప్పటి వరకు ప్రజలకు అందించిన సంక్షేమ పాలన ఒక అజెండా అయితే మరొక కీలకమైన అజెండా బీసీ రిజర్వేషన్లు. కులగణన చేపట్టి బీసీలకు న్యాయపరంగా రావాల్సిన రిజర్వేషన్లు కల్పించడంలో ఛాంపియన్లుగా వచ్చామని ప్రజల ముందుకెళ్లి ఓట్లు అడగబోతోంది. స్థానిక అభ్యర్థులకు ఈ మేరకు స్పష్టమైన సంకేతాలు ఇచ్చేశారు.

### కాంగ్రెస్‌కు ప్రధాన అస్త్రం బీసీ రిజర్వేషన్లు

ఉచిత బస్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, రైతు భరోసా లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే సాధ్యమైందని ప్రజలను మెప్పించబోతోంది. ఇది ప్రజలకు చెబుతూనే బీసీ రిజర్వేషన్ అంశాన్ని ప్రజల ముందు చర్చకు పెడుతోంది. అందుకే ఆర్డినెన్స్ తీసుకొచ్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజ్వరేషన్లు అమలుకు సిద్ధమైంది. ప్రస్తుతానికి కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లును ఒత్తిడి తీసుకొచ్చి ఆమోదింపజేస్తామని ప్రచారం చేయనుంది. వచ్చే ఎన్నికల నాటికి పూర్తి స్థాయిలో బీసీ రిజర్వేషన్లు తీసుకొస్తామని గట్టిగా చెబుతోంది. బీసీ వర్గం ఓటు బ్యాంకును తమవైపు తిప్పుకునేందుకు ఇప్పటి నుంచే పావులు కదుపుతోంది.

### కేంద్రాన్ని దోషిగా నిలబెట్టేందుకు ప్రయత్నం

బీసీ రిజర్వేషన్ కల్పించడంలో దేశానికి ఆదర్శంగా మారామంటూ కాంగ్రెస్‌లోని ఢిల్లీ నుంచి గల్లీ వరకు అందరితో చెప్పిస్తోంది. ప్రస్తుతం రిజర్వేషన్ల బంతి కేంద్రం కోర్టులోనే ఉందని ప్రజలకు వివరిస్తోంది. చిత్తశుద్ధితో రూపొందించిన బిల్లును ఆమోదింపజేసేందుకు స్థానికి బీజేపీ నేతలు కలిసి రావాలని కూడా పిలుపునిస్తున్నారు. కేంద్ర పెద్దలను ఒప్పించి బీసీ బిల్లును ఆమోదించేలా చూడాలని

2లో..

ప్రపంచంలోనే అత్యంత విశ్వసనీయ

## నేతగా ప్రధాని మోదీ

### - 75 శాతం ప్రజాదరణతో మళ్లీ నంబర్ వన్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రపంచంలోని అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారిర రికార్డు సృష్టించారు. ఓ సంస్థ నిర్వహించిన తాజా సర్వే ప్రకారం ప్రధాని మోదీ మరోసారి ప్రపంచ నాయకులలో అత్యధిక ఆమోద రేటింగ్‌ను పొందారు. 75

2లో..



పెరుగుతున్న గోదావరి

## వరద ఉధృతి

### - లోతట్టు ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నదికి వరద నీరు వచ్చి చేరుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. శనివారం సాయంత్రం 7 గంటల నాటికి భద్రాచలం వద్ద నీటిమట్టం 35.3 అడుగులు అందని పేర్కొన్నారు. ధవళేశ్వరం వద్ద రాత్రి 7 గంటలకు ఇన్, ఔట్ ఫ్లో 4.44 లక్షల క్యూసెక్కులు ఉందని ముందస్తుగా ప్రభావితం చూపే అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ,

2లో..



## అమరావతిలో మారుతున్న లెక్కలు

### - ఏం జరుగుతోంది.?

అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీ రాజధాని అమరావతి కేంద్రంగా కీలక సమీకరణాలు చోటు చేసుకుంటున్నాయి. 2024 ఎన్నికల ఫలితాల్లో రాజధాని అంశం డిసైడింగ్ ఫ్యాక్టర్ గా నిలిచింది. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తరువాత అమరావతిలో కదలిక వచ్చింది. పనులు ప్రారంభం అయ్యాయి. కాగా, రెండో విడత భూ సమీకరణ అంశం మొత్తంగా సమీకరణాలపైనే ప్రభావం పడింది. ఇప్పటికీ సీఆర్డీఏ ఈ అంశం పైన స్పష్టత ఇవ్వటం లేదు. అటు జగన్ రాజధాని పైన ఆసక్తి కర వ్యాఖ్యలు చేసారు. సమీకరణ పై పవన్ అభిప్రాయం పైన చర్చ జరుగుతోంది.

### కీలక పరిణామాలు

అమరావతి కేంద్రంగా ఆసక్తి కర పరిణామాలు తెర మీదకు వస్తున్నాయి. కూటమి ప్రభుత్వం ఏపీ రాజధాని అమరావతి నిర్మాణాలను మూడేళ్లలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చింది. టెండర్లు పిలిచి పనులు అప్పగించింది. మాజీ సీఎం జగన్ మూడు రాజధానులు అంటూ

2లో..

## బీజేపీలో బీఆర్ఎస్‌ను విలీనం చేస్తానని చెప్పారు



### కేటీఆర్‌పై బీజేపీ ఎంపీ సంచలన ఆరోపణలు

- సీఎం రమేశ్ కు రేవంత్ రెడ్డి భారీ నామినేషన్ వర్క్ ఇచ్చారన్న కేటీఆర్
- రేవంత్ పై బురద చల్లడం కోసం తనపై ఆరోపణలు చేస్తున్నారన్న సీఎం రమేశ్
- కేటీఆర్ ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధమని స్పష్టీకరణ

2లో..

## జైపాల్ రెడ్డి లేకుంటే తెలంగాణ వచ్చేది కాదు

### - జైపాల్ రెడ్డి డెమోక్రసీ అవార్డులో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని, ఆయన లేకపోతే తెలంగాణ వచ్చి ఉండేది కాదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జైపాల్ రెడ్డికి రాజకీయ ప్రత్యర్థులే గానీ శత్రువులు ఎవరూ లేరని అన్నారు. సిద్ధాంతపరమైన రాజకీయాలే తప్ప వారు ఏనాడూ పదవులను ఆశించలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ రాజకీయాల్లో ధన ప్రభావం పెరిగి ప్రజాస్వామిక స్ఫూర్తికి ప్రమాదకర పరిస్థితులు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ధన ప్రభావం తగ్గి విలువలతో కూడిన సిద్ధాంతపరమైన రాజకీయాలు ఉండాలని చెప్పారు. ఈనాడు సిద్ధాంతపరమైన రాజకీయాలు కాకుండా ఎవరెంత వేగంగా డెలివరీ చేస్తారన్న 'స్విగ్గీ పాలిటిక్స్' తెరమీదకొచ్చాయని, ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకర పరిణామమని రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ, ఐసీఎఫ్ఏఐ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ పార్లమెంటేరియన్ స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి పేరిట

3లో..

## ఏపీ దివాలా అంచున ఉంది

### - వైఎస్ జగన్ ఆందోళన



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి రోజు రోజుకు దిగజారిపోతోందని వైసీపీ అధినేత జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదికలను సోషల్ మీడియాలో పోస్టు చేసిన ఆయన తీవ్ర విమర్శలు చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి

2లో..

## వరంగల్ సమగ్రాభివృద్ధే ప్రభుత్వ సంకల్పం

- వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు
- మామునూరు ఎయిర్‌పోర్ట్, టెక్స్‌టైల్ పార్క్‌పై మంత్రి పొంగులేటి సమీక్ష
- 2057కు తగ్గట్లుగా ప్లాన్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్: వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, అందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్-చార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. వరంగల్ నగర అభివృద్ధిపై

2లో..

## స్కాంపై డైవర్షన్ కోసమే విలీన రాజకీయం

### - సీఎం రమేష్‌కు కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) దేశంలో ఎక్కడా జరగని అవినీతిపూరిత రాజకీయ కుమ్మక్కు తెలంగాణలో జరుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బావమరిదికి రూ. 1,137 కోట్ల అమృత్ కాంట్రాక్టు, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో బీజేపీ ఎంపీ సీఎం రమేశ్‌కు రూ. 1660 కోట్ల రోడ్ కాంట్రాక్టు ఇచ్చారని ఆరోపించారు. ఇంతకన్నా దిగజారుడు రాజకీయం, దౌర్భాగ్యపు దందా ఇంకొకటి ఉంటుందా అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎం రమేశ్ ఇద్దరి బాగోతాన్ని తాను బయటపెట్టడంతో వారిద్దరూ కుడితిలో పడిన ఎలుకలా కొట్టుకుంటున్నారని

2లో..

# నితీశ్‌కు మద్దతిచ్చినందుకు బాధ పడ్తున్నా

యంత్రాంగం చేతులెత్తేసిందని, హత్యలు, దోపిడీలు, కిడ్నాప్‌లు, అత్యాచారాలు నిత్యకృత్యంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. నేరాలను నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. నేరాల రేటును ప్రభుత్వం అదుపు చేయలేకపోతోందని, బీహార్‌లో ప్రజలు సురక్షితంగా ఉండలేకపోతున్నారని అన్నారు. ప్రజలను రక్షించలేని స్థితిలో ఉన్న ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నందుకు అసంతృప్తిగా ఉందని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం ఇకనైనా మేల్కొని, నేరాలను నియంత్రించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం బీహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వంలో చిరాగ్ పాశ్వాన్‌కు చెందిన లోక్ జనశక్తి పార్టీ (రాం విలాస్ పాశ్వాన్) మిత్రపక్షంగా ఉంది. అయితే, రాబోయే లోక్ సభ ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని, అన్ని స్థానాల్లో బరిలోకి దిగుతుందని చిరాగ్ పాశ్వాన్ ఇదివరకే సంకేతాలు ఇచ్చారు.

# గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు ప్రమాణం

హాల్‌లో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అశోక్ గజపతిరాజు కుటుంబ సభ్యులతో పాటు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, పలువురు ఎంపీలు, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు నారా లోకేశ్, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు పలువురు టీడీపీ నేతలు హాజరయ్యారు.

# ముంబై-పుణే హైవేపై ట్రక్కు బీభత్సం

ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించారు. అయితే, అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం ముంబై వైపు వెళ్లే మార్గంలో, కొత్త సొరంగం దాటిన తర్వాత ఫుడ్ మాల్ హోటల్ ప్రాంతానికి సమీపంలో జరిగింది. సాయంత్రం రద్దీ సమయంలో జరిగిన ఈ ఘటనతో హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం, లోనావాలా ఘాట్ నుంచి కిందకు వస్తున్న ఒక భారీ కంటైనర్ ట్రక్కు బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో దాని నియంత్రణ కోల్పోయింది. వేగంగా దూసుకొచ్చిన ట్రక్కు ముందు వెళుతున్న అనేక వాహనాలను వరుసగా ఢీకొట్టింది.ప్రమాద తీవ్రతకు సుమారు 20కి పైగా కార్లు, ఎస్‌యూవీలు ఒకదానికొకటి ఢీకొని నుజ్జునుజ్జు అయ్యాయి. దెబ్బతిన్న వాహనాల్లో బీఎమ్‌డబ్ల్యూ, మెర్సిడెస్ బెంజ్ వంటి కొన్ని ఖరీదైన లగ్జరీ కార్లు కూడా ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రమాదం జరిగిన తీరును బట్టి వాహనాల ముందు భాగాలు, వెనుక భాగాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. కొన్ని వాహనాలు రోడ్డు పక్కకు దూసుకెళ్లగా, మరికొన్ని వాహనాలు ఒకదానిపై ఒకటి పడిపోయాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక పోలీసులు, హైవే పెట్రోలింగ్ బృందాలు, అత్యవసర సేవల సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించడంతో పాటు, దెబ్బతిన్న వాహనాలను రోడ్డుపై నుంచి తొలగించడానికి క్రేన్‌లను ఉపయోగించారు. ప్రమాదం కారణంగా నిలిచిపోయిన ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి అధికారులు తీవ్రంగా శ్రమించారు. ట్రక్కు డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతనికి నిర్వహించిన వైద్య పరీక్షల్లో మద్యం సేవించలేదని నిర్ధారణ అయ్యింది. ట్రక్కు బ్రేకులు ఎందుకు ఫెయిల్ అయ్యాయి, మరే ఇతర సాంకేతిక లోపాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంపై మరింత సమాచారం వెల్లడికావాల్సి ఉంది.

## తెలంగాణకు
# కొత్త నాయకత్వం అవసరం

తొలి లీడర్ ఇంట్లో ఇల్లాలని తెలిపారు. “లీడర్ అంటే ఎవరో ఆకాశం నుంచి ఊడిపడరు. తల్లి గర్భంలో నుంచి ఎవరూ కూడా నాయకత్వ లక్షణాలతో పుట్టరు. నేర్చుకుంటూ, మార్చుకుంటూ ముందుకెళ్లేవాడే నాయకుడు అవుతాడు తప్పా మూస పద్ధతిలో కొనసాగేవాడు నాయకుడు కాదు.” అని వ్యాఖ్యానించారు.తోటివారి గోప్యతను, మర్యాదను కాపాడకుండా ఏది పడితే అది మాట్లాడడం ట్రెండ్ గా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకు యూట్యూబర్ల అండ కూడా బాగా ఉందని, ఎవరెక్కువ తిడితే వారికి అన్ని వ్యూవ్స్ ఎక్కువ వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ జాగృతి నాయకులు తిట్టకుండా పదునైన విమర్శ చేయడం నేర్చుకోండని సూచించారు. తిట్లకు దిగజారామంటే విషయం లేదని అర్థమని, పక్కోడిని తిడుతున్నారంటే కంటెంట్ లేనట్లు అర్థమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ ఎప్పుడూ ఎమ్మెల్యే, ఎంపీగా లేరు.. కానీ ఇవాళటికీ అందరం గాంధీని గుర్తు చేసుకుంటామని చెప్పారు. “తెలంగాణ జాగృతి నుంచి గాంధీగిరికి కొత్త భాష్యం చెప్పాల్సిన అవసరం ఉంది.

శత్రువు ఒక చెంపపై కొడితే మరో చెంపు చూపించమని గాంధీ అంటారు. కానీ మనం శత్రువు దెబ్బ కొట్టకుండా చూసుకోవాలి. మన ఆలోచనే ఆయుధం కావాలి.” అని వ్యాఖ్యానించారు. సామాజిక స్పృహ కలిగిన రాష్ట్రాల్లో తెలంగాణ 11వ స్థానంలో ఉందని ఒక సర్వేలో తేలిందని ప్రస్తావించారు.సాంస్కృతిక నేపథ్యం లేకుండా ఏ జాతి కూడా మనుగడ సాధించలేదని, సాంస్కృతిక నేపథ్యం లేని జాతి పునాది లేకుండా కట్టిన బిల్డింగ్ లాంటిదని వివరించారు. తెలంగాణ జాతికి అద్భుతమైన సాంస్కృతిక నేపథ్యం ఉందని తెలిపిన ఎమ్మెల్సీ కవిత దాన్ని పరిరక్షించడమే మన ఆలోచనగా తెలంగాణ జాగృతి పని చేస్తూ వచ్చిందని స్పష్టం చేశారు. గత 19 ఏళ్లలో మన భాష, యాస, కట్టు, బొట్టు, బతుకమ్మ, బోనం వంటి వాటి గురించి కొట్లాడిందని, తెలంగాణ ఉద్యమకాలంలో యాసను అవహేళన చేసిన ఒక వ్యక్తికి నంది అవార్డును ఇవ్వాన్ని నిరసించిన ఒకే ఒక సంస్థ తెలంగాణ జాగృతి అని, తెలంగాణకు వ్యతిరేకంగా ఉన్న ఆంధ్రా సినిమాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చిన ఏకైక సంస్థ తెలంగాణ జాగృతి అని వివరించారు. నమ్మిన సిద్దాంతం కోసం ఎంత పెద్ద వ్యక్తులైనా సరై, ఎంత పెద్ద మాద్యమమైనా ఎదురొడ్డి నిలిచిన సంస్థ తెలంగాణ జాగృతి అని తేల్చిచెప్పారు.

తెలంగాణ రాకముందు రాష్ట్రం కోసం కొట్లాడాము వచ్చిన తర్వాత ప్రజల అభివృద్ధి కోసం పనిచేశామని, యువతలో నైపుణ్యాభివృద్ధి కోసం స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. తెలంగాణకు నష్టం జరుగుతుంటే తెలంగాణ జాగృతి ఊరుకోబోదని, తెలంగాణకు నష్టం చేసే బనకచర్ల ప్రాజెక్టును తెలంగాణ జాగృతి ఆపి తీరుతుందని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు.

## ప్రపంచంలోనే అత్యంత
# విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ

శాతం భారీ ఆమోద రేటింగ్‌తో ఆయన ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన, అత్యంత విశ్వసనీయమైన నాయకుడిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. ముఖ్యంగా ఈ విషయాన్ని వెల్లడిస్తూ బీజేపీ నేత అమిత్ మాలవీయ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. భారత్ సురక్షితమైన చేతుల్లోనే ఉందని స్పష్టం చేశారు. ఈ ఏడాది జులై 4వ తేదీ నుంచి 10వ తేదీ మధ్య మార్నింగ్ కన్సల్ట్ ఈ సర్వే నిర్వహించింది. అందులో ప్రపంచంలోని ప్రధాన నాయకుల పేర్లను ఇచ్చి అత్యంత విశ్వసనీయత కల్గిన నాయకుడిని ఎంచుకోమంటారు. కేవలం భారతీయులు మాత్రమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మిలియన్ల మందీ ఈ సర్వేలో పాల్గొన్నారు. అయితే ఈ జాబితాలో ప్రధాని మోదీ గణనీయమైన తేడాతో ఇతర ప్రపంచ నాయకుల కంటే ముందున్నారు. ముఖ్యంగా 75 శాతం మద్దతుతో ప్రధాని మోదీ మొదటి స్థానంలో నిలవగా 57 శాతంతో దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే-మ్యుంగ్ రెండో స్థానంలో నిలిచారు.ఇక మూడో స్థానంలో అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలి, నాలుగో స్థానంలో కెనడా ప్రధాన మంత్రి మార్క్ కార్నీలు నిలిచారు. అయితే అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు మాత్రం ఎవరూ ఊహించనంత దిగువ స్థాయికి పడిపోయారు. కేవలం 44 శాతం మంది మద్దతుతో 8వ స్థానంలో నిలిచి అందరికీ గట్టి షాక్ ఇచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రజాదరణ కల్గిన నేతగా మోదీ ఇప్పటికే అనేక మార్లు తొలి స్థానం దక్కించుకున్నారు. ముఖ్యంగా 2021 సెప్టెంబర్‌లో ఇదే మార్నింగ్ కన్సల్ట్ నిర్వహించిన సర్వేలో ప్రధాని మోదీకి 70 శాతం మంది మద్దతు పలకగా నెంబర్ వన్‌గా నిలిచారు. అలాగే 2022 ప్రారంభంలో కూడా సర్వే చేయగా 71 శాతంతో రికార్డు సృష్టించారు.ఆ తర్వాత ఏప్రిల్, సెప్టెంబర్, డిసెంబర్ నెలల్లో కూడా సర్వేలు నిర్వహించగా.. 76 శాతం మద్దతుతో మూడు సార్లు ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడిగా రికార్డు నెలకొల్పారు. 2024 ఫిబ్రవరిలోనే చేసిన సర్వేలో ఏకంగా 78 శాతంతో మరోసారి అగ్రస్థానంలో నిలిచారు.

ఇక తాజాగా చేసిన సర్వేలో 75 శాతంతో మళ్లీ నెంబర్ వన్‌గా నిలిచి తన స్థానాన్ని నిలుపుకున్నారు. ప్రధాని మోదీకి ఈ స్థానం లభించడం వెనుక అనేక కారణాలు ఉన్నట్లు పలువురు విశ్లేషకులు చెబుతున్నారు. ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు, దేశ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి, అంతర్జాతీయ వేదికలపై భారతదేశ ప్రభావాన్ని పెంచడంలో ఆయన పాత్ర వంటివి ఈ ప్రజాదరణకు కారణాలుగా నిలుస్తున్నాయన్నారు. దేశ ప్రజల సంక్షేమం పట్ల ఆయనకున్న నిబద్ధత, సుపరిపాలన అందించాలనే ఆయన దృక్పథం అంతర్జాతీయ సమాజం దృష్టిని ఆకర్షించాయని చెబుతున్నారు. అలాగే కఠినమైన సవాళ్లు ఎదురైనప్పుడు కూడా ఆయన నాయకత్వంపై ప్రజలకున్న విశ్వాసం చెక్కుచెదరలేదని ఈ సర్వే ఫలితాలు రుజువు చేస్తున్నాయి.

ప్రపంచవ్యాప్తంగా రాజకీయ అస్థిరతలు, ఆర్థిక సవాళ్లు తలెత్తుతున్న ప్రస్తుత తరుణంలో ఒక నాయకుడు ఇంతటి స్థిరమైన, ఉన్నతమైన ఆమోద రేటింగ్‌ను పొందడం అసాధారణం కాగా మోదీ తన స్థానాన్ని నిలుపుకుని అందరు మెచ్చిన నేతగా నిలిచారు.

# తెలంగాణ రాజకీయాల్లో బీసీ వర్సెస్ బనకచర్ల

ఒత్తిడి తీసుకొస్తున్నారు

### దత్తత్రేయ పేరు తేవడంతో అలర్ట్ అయిన బీజేపీ

అంతే కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మధ్యకాలంలో కీలకమైన డిమాండ్ ఒకటిచేశారు. బీసీ నేత అయిన బండారు దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిగా ఎంపిక చేయాలని కొత్త వాదన తీసుకొచ్చారు. “ఉపరాష్ట్రపతి పదవిని ఈదఫా తెలంగాణకు ఇవ్వాలి. ఉపరాష్ట్రపతిగా ఉన్న తెలుగు వ్యక్తి వెంకయ్య నాయుడును రాష్ట్రపతి కాకుండా ఇంటికి పంపించారు. సికింద్రాబాద్ నుంచి గెలిచి కేంద్రమంత్రిగా ఉన్న బీసీ నేత దత్తాత్రేయను గవర్నర్‌గా పంపి ఆ పదవిని కిషన్ రెడ్డికి ఇచ్చారు. బీసీ నేతగా ఉన్న సంజయ్‌ను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించి కిషన్ రెడ్డికి, ఆయన తర్వాత రాంచందర్‌రావుకు ఇచ్చారు. బీజేపీ బీసీలకు అన్యాయం చేసింది. బీసీలకు చేసిన ఈ అన్యాయాన్ని సరిచేసుకునేందుకు దత్తాత్రేయకు ఉపరాష్ట్రపతి పదవి ఇస్తే బాగుంటుంది. మద్దతు ఇచ్చే విషయంలో ప్రయత్నం చేస్తాను”.తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల విషయంలో తమను ఇరికించేందుకు కాంగ్రెస్ వేస్తోన్న ఎత్తుగడని పసిగట్టింది బీజేపీ. అందుకే విరుగుడుగా ముస్లింలకు మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఏంటని నిలదీస్తోంది. ఇలా చేయడం వల్ల రెండు శాతం రిజర్వేషన్లు నిజమైన బీసీలు కోల్పోతున్నారని బీజేపీ ప్రచారం మొదలు పెట్టింది. ముందుగా తెలంగాణ ముఖ్యమంత్రి పదవి బీసీలకు ఇవ్వాలనే డిమాండ్ తెరపైకి తీసుకొచ్చింది. “సీఎం రేవంత్ రెడ్డి బండారు దత్తాత్రేయను వైస్ ప్రెసిడెంట్ చేయాలంటున్నారు కదా, మేము అడుగుతున్నాము పొన్నం ప్రభాకర్‌ను లేదా నా ఫ్రెండ్ మహేష్ కుమార్ గౌడ్ ని ముఖ్యమంత్రిగా చేయండి” అని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు డిమాండ్ చేశారు. స్వయంగా తాను బీసీనని చెప్పుకున్నారు రామచందర్‌రావు. బిసిలకి తమ మొదటి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిసిలకి ఎక్కువ సీట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

### హిందూ- ముస్లిం సెంటిమెంట్‌తో బీజేపీ

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా ఇదే లైన్‌లో మాట్లాడుతున్నారు. కాంగ్రెస్‌ను బీసీల ఛాంపియన్ కాదని చీటింగ్ చేస్తోందని ఆరోపిస్తున్నారు. ఇప్పుడు 42 శాతం రిజర్వేషన్లు అంటూ ఊదరగొడుతున్న రేవంత్ రెడ్డి వాస్తవంగా వాళ్లకు ఇచ్చేది 32 రెండు శాతమేనని అన్నారు. ఇందులో పది శాతం అసదుద్దీన్, అక్బరుద్దీన్, అజహర్, షబ్బీర్ అలీ లాంటి వాళ్లకు వెళ్తాయని చెప్పుకొచ్చారు. ఇప్పుడు కాంగ్రెస్ తీసుకొచ్చిన రిజర్వేషన్‌లతో ఎన్నికలకు వెళ్తే ఎక్కువ చోట్ల ముస్లింలకు పోటీ చేసే అవకాశం లభిస్తుందని చెప్పుకొచ్చారు.

### చంద్రబాబు, బనకచర్లతోనే బీఆర్ఎస్ రాజకీయం

కాంగ్రెస్ బీజేపీ మధ్య రాజకీయం ఇలా ఉంటే బీఆర్ఎస్ మాత్రం తన పాత సెంటిమెంట్ అస్త్రాన్ని మరోసారి తీస్తోంది. చంద్రబాబు తెలంగాణ రాజకీయాల్లోకి వస్తున్నాడని ప్రచారం చేస్తోంది. ఆయన్ని కట్టడి చేసేందుకు ముందస్తుగానే బనచకర్ల వివాదాన్ని తెరపైకి తీసుకొస్తోంది. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని కాపాడుతున్న చంద్రబాబు చెప్పినట్టు బీజేపీ లీడర్లు నడుచుకుంటున్నారని, తన గురువుకు నీళ్లు దారాదత్తం చేస్తున్నారని రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తోంది. చంద్రబాబు పేరుతో రేవంత్, బీజేపీని కొట్టొచ్చని భావిస్తోంది. బీసీ వర్గీకరణ జోలికి వెళ్లకుండా కేవలం బనకచర్ల, చంద్రబాబు టార్గెట్‌గానే పని చేస్తోంది బీఆర్ఎస్. మీటింగ్ ఎలాంటిదైనా, పాల్గొన్నది ఏ లీడర్ అయినా సరే కృష్ణాగోదావరి నీళ్లు, బనకచర్ల, చంద్రబాబు ప్రస్తావన లేకుండా వారి ప్రసంగాలు సాగడం లేదు. అందుకే బీఆర్ఎస్ ప్రచారానికి విరుగుడుగా బహిరంగ సభల్లో నీళ్ల విషయంలో రాజీ పడబోమని కాంగ్రెస్ నేతలు పదే పదే చెబుతున్నారు. ఈ మధ్య కేంద్ర మంత్రి నిర్వహించిన మీటింగ్‌కు వెళ్లి ఇదే విషయాన్ని చెప్పామంటున్నారు. ప్రస్తుతానికి దీనిపై ఎక్కువ ఫోకస్ చేయడం కంటే బీసీ రిజర్వేషన్లు, సంక్షేమాన్ని ఎక్కువ ప్రచారం చేయాలని కాంగ్రెస్ ప్లాన్ చేస్తోంది. బీఆర్ఎస్ మాత్రం బీసీ రిజర్వేషన్ అంశాన్ని పట్టించుకోకుండా కేవలం నీళ్లపైనే సెంటిమెంట్ నిప్పులు రాజేసే ప్రయత్న చేస్తోంది. అప్పుడప్పుడూ ఒకరిద్దరు మాట్లాడుతున్నా పెద్దగా ప్రజల్లోకి వెళ్లడం లేదు.

# పెరుగుతున్న గోదావరి వరద ఉధృతి

కాకినాడ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని మండల అధికారులను అప్రమత్తం చేసినట్లు ప్రఖర్ జైన్ తెలిపారు. ఎప్పటికప్పుడు వరద ప్రవాహాన్ని పర్యవేక్షిస్తూ అధికారులకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు ఇస్తున్నామన్నారు. తుంగభద్ర నది 40 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం ఉందని వెల్లడించారు. గోదావరి, కృష్ణా, తుంగభద్ర నదుల వరద ప్రవాహం హెచ్చరిక స్థాయికి చేరనప్పటికీ దిగువకు నీటిని విడుదల చేస్తున్నందున ఆయా నదీపరీవాహక ప్రాంత, లోతట్టు గ్రామ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బోట్లు, మోటర్ బోట్లు, స్టీమర్లలతో నదిలో ప్రయాణించడం, వరద నీటిలో ఈతకు వెళ్ళడం, చేపలు పట్టడం, స్నానాలకు వెళ్ళడం లాంటివి చేయరాదని సూచించారు. సోషల్ మీడియాలోని వదంతులు నమ్మొద్దని స్పష్టం చేశారు. ఆదివారం నాడు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు, మిగతా జిల్లాలో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందన్నారు. శనివారం సాయంత్రం 7 గంటల నాటికి పాడేరులో 70 మిమీ, కర్నూలు జిల్లా కృష్ణగిరిలో 29మిమీ, అల్లూరి జిల్లా ముంచింగిపుట్టులో 24మిమీ, అన్నమయ్య జిల్లా గాలివీడులో 22మిమీ వర్షపాతం నమోదయిందన్నారు.

## వరంగల్ సమగ్రాభివృద్దే
# ప్రభుత్వ సంకల్పం

పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి వరంగల్ ఎయిర్‌పోర్ట్, మెగా టెక్స్‌టైల్ పార్క్, భద్రకాళి టెంపుల్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్‌రింగ్ రోడ్డు, రైల్వే తదితర అంశాలపై రాష్ట్ర సచివాలయంలో శనివారం సమీక్షించారు.

### రెండో రాజధానిగా వరంగల్ సిటీ అభివృద్ధి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండవ రాజధానిగా చేయాలన్ని సంకల్పంతో పనిచేస్తున్నాం. గతంలో ఎన్నడూ లేని విధంగా వరంగల్ సిటీ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకొని అధికారులు పనిచేయాలి. వరంగల్ అభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన డి.పి.ఆర్. టెండర్, పనులు ప్రారంభంతోపాటు వాటిని పూర్తి చేయడానికి లక్ష్యాన్ని నిర్ధేశించుకొని పనిచేయాలని' సూచించారు.

### వరంగల్ ఎయిర్ పోర్ట్ కల సాకారం

వరంగల్ ప్రజల ఎన్నో ఏళ్ల కల అయిన మామునూరు ఎయిర్ పోర్ట్ త్వరలో సాకారం కానుంది. అయితే ఎయిర్ పోర్ట్‌కు అవసరమైన భూ సేకరణను అధికారులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. భూ సేకరణకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉండాలని రెండు రోజుల కిందట 205 కోట్లు విడుదల చేశాం. ఈ భూ సేకరణకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు విడుదల చేస్తాం. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ కోసం అక్కడ రాజీవ్ గాంధీ టౌన్ షిప్‌లో ఆర్ %ఽ% ఆర్ ప్యాకేజీ కింద 1398 మంది లబ్దిదారులను గుర్తించాం. వారికి 863 ప్లాట్‌లు కేటాయించాం. ఈ కాలనీకి సంబంధించి సెప్టెంబర్ చివరి నాటికి మౌలికసదుపాయాల కల్పన పూర్తయ్యేలా అధికారులు చూడాలి. వెటర్నరీ హాస్పిటల్, గ్రామ పంచాయితీ కార్యాలయ భవనం, ప్రాథమిక పాఠశాల నిర్మించాలని, మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో స్థానికులకు ఉపాధి, ఉద్యోగ కల్పనలో అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని' మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

### 2057 జనాభా కోసం వరంగల్‌లో మార్పులు చేర్పులు

2057 జనాభాను దృష్టిలో పెట్టుకొని రూ. 4170 కోట్లతో వరంగల్ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. పనులు త్వరగా చేయడానికి విభజించుకొని దశల వారీగా చేపట్టాలని మంత్రి పొంగులేటి సూచించారు. భద్రకాళి అమ్మవారి మాడవీధులతోపాటు కల్యాణ మండపం, విద్యుత్ అలంకరణ, పూజారి నివాసం వచ్చే దసరా నాటికి అందుబాటులోకి తెచ్చేలా ప్లాన్ ప్రకారం పనిచేయాలన్నారు. అమ్మవారి ఆలయ అభివృద్ధి పనుల పర్యవేక్షణకు స్వయంగా వస్తానని మంత్రి పొంగులేటి చెప్పారు. రోప్‌వే, గ్లాస్‌బ్రిడ్జి తో సహా అన్ని పనులు డిసెంబర్ వరకు పూర్తి చేయాలన్నారు.

### అమ్మవారి ఆలయంలో త్వరలో భోజనం తయారీ

భద్రకాళి చెరువు ఏరియాలో ఇప్పటివరకూ 3.5 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించగా రూ.2.06 కోట్ల మట్టిని విక్రయించామని అధికారులు తెలిపారు. ఈ వర్షాకాలం పూర్తయిన వెంటనే ఈ చెరువు మట్టిని తరలించాలని మంత్రి పొంగులేటి అధికారులకు సూచించారు. ఆలయంలో యంత్రాల సాయంతో భోజన తయారీ చేయడానికి తగ్గట్టుగా నిర్మాణాలు చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అనుగుణంగా వరంగల్ జిల్లాలో క్రికెట్ స్టేడియానికి అవసరమైన భూమిని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. హాస్పిటల్ లో ప్రజలకు, హాస్టల్ లో విధ్యార్థులకు మరింత మెరుగైన సేవలు అందేలా చూడడానికి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీ బలరాం నాయిక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, నాయని రాజేందర్, కె.నాగరాజు, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, అంజిరెడ్డి, బస్వరాజు సారయ్య, బండ ప్రకాష్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కలెక్టర్లు, ఎస్పీలు పాల్గొన్నారు.

# అమరావతిలో మారుతున్న లెక్కలు

అమరావతిని పూర్తిగా విస్మరించారు. ఫలితంగా ఎన్నికల్లో ఓడిపోయారు. ఇప్పుడు అమరావతి వ్యతిరేక వ్యాఖ్యలు ఏ మాత్రం చేయటం లేదు. అమరావతి నిర్మాణంలో ఖరారు చేస్తున్న ధరల పైన ప్రశ్నించారు. అడుగు నిర్మాణానికి ఇంత ఖర్చు ఎక్కడైనా ఉందా అని వ్యాఖ్యానించారు. కాగా, రాజధాని విస్తరణ కోసం ప్రభుత్వం ప్రతిపాదించిన రెండో విడత భూ సమీకరణ పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

### కనిపించని ఆనందం

అమరావతి భూ సమీకరణ పైన రైతుల్లో ఏకాభిప్రాయం లేదు. సీఆర్డీఏ నిర్వహించిన గ్రామ సభల్లో పలువురు రైతులు అభ్యంతరం వ్యక్తం చేసారు. రాజధాని కేంద్రంగా చోటు చేసుకుంటున్న పరిణామాల పైన డిప్యూటీ సీఎం పవన్ స్పందించారు. మంత్రివర్గ భేటీలో రెండో విడత భూ సమీకరణ పైన పునరాలోచన చేయాలని సూచించినట్లు సమాచారం. తాజాగా పవన్ ఇచ్చిన ఇంటర్వ్యూల్లో నూ అక్కడ ఇతరులకు గందరగోళం చేసేందుకు ప్రభుత్వాన్ని విమర్శించేందుకు అవకాశం ఇవ్వకూడదనే ఉద్దేశంతోనే తన సూచన చేసానని చెప్పుకొచ్చారు. రాజధానిలో చోటు చేసుకొంటున్న పరిణామాలను వైసీపీ నిశితంగా గమనిస్తోంది. తాజాగా రాజధాని రైతులకు కౌలు డబ్బులు అందించింది. అయినా రైతుల్లో ఎక్కడా ఆనందం కనిపించటం లేదు.

### ఏం చేయబోతున్నారు

రాజధాని కోసం భూములిచ్చిన 29,498 మంది రైతుల్లో 23,384 మందికి మాత్రమే కౌలు పొందేందుకు అర్హులుగా ఉన్నారు. అయితే, వారికి కూడా ప్రభుత్వం పూర్తి స్థాయిలో కౌలు చెల్లించ లేదు. 18,638మందికి మాత్రమే కౌలు చెల్లించింది. అయితే, కొందరి బ్యాంకు ఖాతాల్లో కోడ్ తప్పుగా ఉండటంతో నగదు జమ కాలేదని మంత్రి నారాయణ చెబుతున్నారు. భూములు ఇచ్చిన రైతులకు ఏటా పది శాతం పెంచాల్సి ఉంది. ఈ క్రమంలో కౌలు మొత్తం పెరుగుతూ వచ్చింది. అయితే, ఈ పదేళ్లలో రైతుల సంఖ్య తగ్గింది. 29,498 గా ఉండాల్సిన రైతుల సంఖ్య ఇప్పుడు 23,384 కి పడిపోయింది. ఇక రెండో విడత సమీకరణ పైన సీఆర్డీఏ నుంచి స్పష్టత రావటం లేదు. ప్రస్తుత సింగపూర్ పర్యటన ద్వారా రాజధానిలో తిరిగి వారి భాగస్వామ్యం ఏంటనేది స్పష్టత రానుంది. మొత్తంగా అమరావతిలో మాత్రం ప్రస్తుత పరిణామాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి.

# బీజేపీలో బీఆర్ఎస్‌ను విలీనం చేస్తానని చెప్పారు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై బీజేపీ ఎంపీ సీఎం రమేష్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తానని కేటీఆర్ తనతో స్వయంగా అన్నారని రమేష్ ఆరోపించారు. ఈ ఆరోపణ నిజమో, కాదో కేటీఆర్ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల కేటీఆర్ బీజేపీ, కాంగ్రెస్‌లు కలిసి తెలంగాణలో కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని హెచ్‌సీయూ భూముల అమ్మకంలో ప్రభుత్వానికి సహకరించిన బీజేపీ ఎంపీ సీఎం రమేష్‌కు క్విడ్ ప్రోకోగా సీఎం రేవంత్ రెడ్డి రూ.1,600 కోట్ల రోడ్డు కాంట్రాక్టును కట్టబెడుతున్నారని ఆరోపించారు. ఈ ఆరోపణలపై తీవ్రంగా స్పందించిన సీఎం రమేశ్.. కేటీఆర్ ఇంట్లో కుంపటి రగులుకుందని, దానిని దారి మళ్లించడానికి ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ప్రశ్నించారు.సీఎం రమేష్ కేటీఆర్ ఆరోపించిన రూ.1,600 కోట్ల కాంట్రాక్టుకు సంబంధించి వివరణ ఇచ్చారు. ఈ కాంట్రాక్ట్ కోసం చాలా కంపెనీలు పోటీ పడ్డాయని రెండు ప్యాకేజీలలో ఒకటి రుత్విక్ ప్రాజెక్ట్‌కు, మరొకటి ఎల్ అండ్ టీకి దక్కాయని స్పష్టం చేశారు. తాను రుత్విక్ ప్రాజెక్టులో డైరెక్టర్‌గా లేనని పేర్కొన్నారు. రూ.5 లక్షలకు మించిన ఏ ప్రాజెక్టు కూడా నామినేషన్ పద్ధతిలో కేటాయించబడదని టెండర్ ప్రక్రియ ద్వారానే జరుగుతుందని కేటీఆర్‌కు తెలియదా అని రమేష్ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఒక కంపెనీకి వర్క్ ఇవ్వగలరా అని ప్రశ్నిస్తూ 10 ఏళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అదే చేశారా అని నిలదీశారు. తెలంగాణలో, ఆంధ్రప్రదేశ్‌లో ఎంతమంది పనిచేశారనే దానిపై చర్చించడానికి తాను సిద్ధమని కేటీఆర్ ఎక్కడ చెప్పినా అక్కడికి వస్తానని సవాలు విసిరారు.సీఎం రమేష్ మరింత సంచలన ఆరోపణలు చేస్తూ నాలుగైదు నెలల కిందట కవిత జైలులో ఉన్నప్పుడు, నువ్వు ఢిల్లీకి వచ్చి నా దగ్గర టైమ్ తీసుకుని మా ఇంటికొచ్చినది వాస్తవం కాదా.? అని కేటీఆర్‌ను నిలదీశారు. దీనిపై కేటీఆర్ ప్రెస్‌మీట్ పెట్టి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తన ఇంట్లో సీసీటీవీ కెమెరాలు ఉన్నాయని, వీడియో ఫుటేజీని మీడియాకు ఇస్తానని హెచ్చరించారు. ‘బీఆర్ఎస్ హయాంలో చేసిన అవినీతిపై ఈడీ, సీబీఐ రాకుండా చూడండి కవిత బయటకు వచ్చేలా చూడండి మేము దేనికైనా సిద్ధం అని ఆరోజు కేటీఆర్ మాట్లాడారు’ అని సీఎం రమేష్ ఆరోపించారు. అంతేకాకుండా బీజేపీలో బీఆర్ఎస్ విలీనానికి గానీ, బీజేపీతో పొత్తుకు గానీ సిద్ధంగా ఉన్నామని కేటీఆర్ తనతో చెప్పారని, తాను అప్పుడు పెద్దలతో మాట్లాడి చెప్పాలని అన్నానని, వారు వద్దని అన్నారని చెప్పిన తర్వాత కేటీఆర్ ఎంత బాధపడ్డారో కూడా తనకు తెలుసని పేర్కొన్నారు.రాజకీయంగా ఎందుకు సరిగ్గా వెళ్లడం లేదని, తుమ్మల నాగేశ్వరరావు వంటి నాయకులను ఎందుకు దూరం చేసుకున్నారని తాను అడిగినప్పుడు “చంద్రబాబు నాయుడు కమ్మ, కమ్మ నా కొడుకులు మాకు అవసరం లేదని అన్నావు, అప్పుడు కొంచెం నోరు తగ్గించుకుని మాట్లాడమని నేను చెప్పాను’ అని రమేష్ ఆరోపించారు. రెడ్లను నమ్మితే ప్రభుత్వం మారిన మరుసటి రోజే పోయారని వారిని కూడా తిట్టారని రాజకీయాల్లో దీర్ఘకాలం ఉండాలంటే ఇలా మాట్లాడటం సరికాదని తాను హితబోధ చేశానని పేర్కొన్నారు. ‘అప్పుడు కూడా రేవంత్ రెడ్డిని చూసి రెడ్లు పోయారు, చంద్రబాబు నాయుడును చూసి కమ్మ వాళ్లు పోయారు, మాకు (బీఆర్ఎస్) మిగిలింది జగన్ మోహన్ రెడ్డి ఒక్కడే అని అన్నావు, జగన్ కోసం ఉంటామని కూడా చెప్పావు.. అని సీఎం రమేష్ తెలిపారు. తెలంగాణలో రేపటి రోజున బీజేపీ-టీడీపీ పొత్తు పెట్టుకుంటే బీఆర్ఎస్‌కు పుట్టగతులు ఉండవనే భయంతోనే కాంగ్రెస్, బీజేపీల మధ్య బంధం ఉందని కేటీఆర్ మాట్లాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీల మధ్య బంధం ఉంటుందా.? ఎవరైనా దీనిని నమ్ముతారా అని ప్రశ్నించారు. కేటీఆర్ మాట్లాడే భాష తీరును తప్పుబట్టారు. కేటీఆర్ తన గురించి మాట్లాడాడు కాబట్టే ఈ విషయాలను బయటకు చెబుతున్నానని అవి ప్రైవేట్ చర్చలని, అక్కడ ఇంకా కొందరున్నారని ఆ వివరాలు బయటకు చెప్పకూడదని, ఆ బాధ్యత తనపై ఉందని తెలిపారు. కేటీఆర్ ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# స్కాంపై డైవర్షన్ కోసమే విలీన రాజకీయం

ఎద్దేవా చేశారు. ఉనికిలో లేని ఫ్యూచర్ సిటీకి రోడ్డు వేస్తున్నారని, దానికి రూ.1,660 కోట్ల కాంట్రాక్టు అని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు.హెచ్‌సీయూ భూములు తాకట్టు పెట్టి రూ. 10 వేల కోట్లు దోచుకున్న దారుణమైన పనికి సహకరించినందుకు ఒక రోడ్డును సృష్టించారని ఆరోపించారు. తాను ఇదివరకు చెప్పింది ఇప్పుడు నిజమైందని వ్యాఖ్యానించారు. ఆ పార్టీల దొంగతనం బయటపడటంతో ఈ అంశాన్ని పక్కదారి పట్టించేందుకు పనికిరాని కట్టుకథలు చెబుతున్నారని ఆరోపించారు. నిబంధనలను ఉల్లంఘించడం, కాంట్రాక్టులు అనుకున్న వారికే కట్టబెట్టడం రేవంత్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అని ఆయన పేర్కొన్నారు. “నీ స్నేహితుడు (రేవంత్ రెడ్డి) 10 వేల కోట్లు దోచుకునేందుకు సహకరించినందుకు నీకు ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్ రూ. 1,660 కోట్ల కాంట్రాక్ట్ అని తేలిపోయింది” అని సీఎం రమేశ్‌ను ఉద్దేశించి అన్నారు. ఈ కుంభకోణాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు బీజేపీలో విలీనం అనే పనికిరాని, పస లేని అంశాన్ని మళ్లీ తెరపైకి తీసుకువస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజల కోసం పుట్టిన పార్టీ, తెలంగాణ ప్రజల కోసం పోరాడే పార్టీ బీఆర్ఎస్ అని, కాబట్టి ఈ పార్టీ ఇప్పుడే కాదు, ఎప్పటికీ ఏ పార్టీలో విలీనమయ్యే ప్రసక్తే లేదని తెలంగాణ ప్రజలకు తెలుసని వ్యాఖ్యానించారు. తాము ఇరకాటంలో పడిన ప్రతిసారి, ఇటు కాంగ్రెస్, అటు బీజేపీ ఈ పనికిరాని అంశాన్ని తెరపైకి తెచ్చి తెలంగాణ ప్రజలను గందరగోళంలోకి నెట్టే ప్రయత్నం చేస్తారని ఆరోపించారు. బీజేపీ ఎంపీ సీఎం రమేశ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇద్దరూ కలిసి వస్తే హెచ్‌సీయూ రూ.10,000 కోట్ల కుంభకోణం, రూ.1,660 కోట్ల రోడ్డు కాంట్రాక్టు కుంభకోణంపై చర్చకు సిద్ధమని తెలిపారు.

ఏపీ దివాలా అంచున ఉంది

త్రైమాసికంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఒత్తిడి గణనీయంగా పెరిగిందన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఆర్థిక నిర్వహణ సవాళ్లు ఎదుర్కొంటున్న ఈ రాష్ట్రంలో సరైన ఆర్థిక వ్యయం లేకపోవడం వల్ల ఆర్థిక స్థిరత్వం దెబ్బతిందన్నదని విమర్శించారు. రాష్ట్ర సొంత ఆదాయం వార్షిక ప్రాతిపదికన కేవలం 3.47 శాతం మాత్రమే పెరిగిందని జగన్ అన్నారు. మొత్తం ఆదాయం అంటే కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులతో సహా 6.14% వృద్ధిని మాత్రమే నమోదు చేశాయని జగన్ అసంతృప్తి వ్యక్తంచేశారు. జీఎస్టీ, సేల్స్ టాక్స్ ఆదాయాలు, గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే తగ్గాయన్నారు. ఇది వినియోగ స్థాయిలలో తగ్గుదలను సూచిస్తుందన్నారు. అదే సమయంలో రాష్ట్ర అప్పు మొదటి త్రైమాసికంలోనే 15.61 శాతం పెరిగిందని ఇది ఆందోళనకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యయాలను భరించడానికి సొంత ఆదాయాలపై ఆధారపడటం తగ్గి, అప్పులు, కేంద్ర నిధులు) ఎక్కువగా ఆధారపడటం స్పష్టంగా కనిపిస్తోందన్నారు.

రాష్ట్ర విభజన తర్వాత ఆర్థిక నిర్వహణ సవాళ్లను ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్‌లో, సంక్షేమం , అభివృద్ధి కోసం సరైన మొత్తంలో ప్రభుత్వ వ్యయం అవసరమని జగన్ స్పష్టం చేశారు. ఇది ప్రైవేట్, పెట్టుబడులను ప్రోత్సహిస్తుందన్నారు. ప్రస్తుత ఆర్థిక గణాంకాలు ఈ లక్ష్యం సాధించడంలో విఫలమవుతున్నాయని సూచిస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న అవినీతి కారణంగా ఆదాయ వనరులలో వృద్ధి నిరాశాజనకంగా ఉందని, కొన్ని రకాల ఆదాయాలలో ప్రతికూల వృద్ధి కూడా నమోదైందని విమర్శించారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి ప్రభ్తువం ఎక్కువ అప్పులు చేస్తోందని టీడీపీ నేతలు ఆరోపించేవారు. కాగ్ కు నివేదికలు కూడా సరిగ్గా ఇవ్వడం లేదని ఫిర్యాదులు చేసేవారు. ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం రావడంతో వైఎస్ జగన్ కూడా ఆర్థిక పరిస్థితిపై కాగ్ నివేదికలు వచ్చినప్పుడల్లా విశ్లేషిస్తున్నారు. అయితే ఆయన తెలుగులో కాకుండా ఇంగ్లిష్ లో ట్వీట్ చేయడంతో ఎంత మందికి అర్థమవుతుందన్న సందేహం వ్యక్తమవుతోంది. జాతీయ స్థాయిలో తెలియడానికే ఇలా ఇంగ్లిష్‌లో ట్వీట్లుచేస్తున్నారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి.

# అభివృద్ధి పనుల్లో అధికారులు నిర్లక్ష్యం వీడాలి

- క్షేత్రస్థాయిలో ప్రజలకు అసౌకర్యం కలిగితే సహించేది లేదు
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక కొరత రానీయవద్దని సూచన
- కరోనా సమయంలో రద్దయిన రైలు సర్వీసులను పునరుద్ధరించాలి
- దిశ సమావేశంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి
- పంచాయతీరాజ్, గ్రామపంచాయతీ సెక్రటరీల పనితీరుపై తీవ్ర అసంతృప్తి
- హాజరైన ఎమ్మెల్యేలు సమావేశం దృష్టికి పలు సూచనలు




**కొత్తగూడెం (ప్రశ్న న్యూస్)** అభివృద్ధి పనుల నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం వీడాలని.. క్షేత్రస్థాయిలో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే సహించబోమని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హెచ్చరించారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెంలోని కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా అభివృద్ధి, సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ( దిశ) సమావేశానికి ఎంపీ రఘురాం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై.. ఇల్లెందు, పినపాక, భద్రాచలం, వైరా, అశ్వారావుపేట ఎమ్మెల్యేలతో కలిసి జిల్లాస్థాయి ఉన్నతాధికాలతో చర్చించారు. నేషనల్ హెల్త్ మిషన్, మధ్యాహ్న భోజనం, సర్వశిక్షా అభియాన్, దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ జ్యోతి యోజన, ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ తదితర పథకాల పురోగతి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ. పంచాయతీరాజ్ శాఖ టెండర్ల నిర్వహణలో విఫలమవుతుందని ఫలితంగా పలు అభివృద్ధి పనులు నిలిచి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. పనితీరు మార్చుకోవాలని.. త్వరలోనే రీటెండర్లు నిర్వహించి పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గ్రామాల్లో ఇసుక కొరత రానీయొద్దని.. అందుకు కావాల్సిన ఏర్పాట్లు చూడాలని కలెక్టర్ కు సూచించారు. పంచాయతీ కార్యదర్శులపై తీవ్రస్థాయిలో ఫిర్యాదులు అందుతున్నాయని.. స్వయంగా తన దృష్టికి అనేక సమస్యలు వచ్చాయని.. వారి తీరు మారకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి తీసుకెళ్లాలని సూచించారు. కరోనా సమయంలో ఆపివేసిన పలు రైలు సర్వీస్ లను పునరుద్ధరించాలని రైల్వే అధికారులను కోరారు. వర్షాకాలం కావడంతో పల్లెల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా.. వైద్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా.. ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.. వివిధ శాఖల పనితీరులో లోపాలను వెల్లడించగా ఎంపీ స్పందిస్తూ త్వరలోనే అందరూ సరిదిద్దుకోవాలని, ఇకపై లోపాలు కనిపించొద్దని సూచించారు.

### క్రీడా సామగ్రి అందజేత

వివిధ ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు క్రీడా సామగ్రిని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అందజేశారు. బ్యాటరీ సైకిళ్లను కూడా పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లోలి వివిధ శాఖల జిల్లా అధికారులు, పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# జైపాల్ రెడ్డి లేకుంటే తెలంగాణ వచ్చేది కాదు

నెలకొల్పిన స్మారక అవార్డును ప్రముఖ రచయిత మోహన్ గురుస్వామికి సీఎం రేవంత్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ జైపాల్ రెడ్డి విద్యార్థి నాయకుడిగా, శాసనసభ్యుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా వివిధ హోదాల్లో ప్రాతినిధ్యం వహించి సుదీర్ఘ కాలం రాజకీయాల్లో కొనసాగారని చెప్పారు. ఆయన సిద్ధాంతపరమైన రాజకీయాలు మాత్రమే చేశారని అన్నారు. 1969లో రాజకీయాల్లో అడుగుపెట్టి 50 సంవత్సరాల పాటు 2019 చివరి శ్వాస వరకు ప్రజల పక్షాన, ప్రజా సమస్యల పరిష్కారానికి, దేశ విధివిధానాలను అమలు చేయడంలోనే కృషి చేశారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. 1984లో పార్లమెంట్‌లో అడుగుపెట్టినప్పటి నుంచి 35 ఏళ్లు వెనుదిరిగి చూడకుండా దేశ రాజకీయాల్లో రాణించారని చెప్పారు. జైపాల్ రెడ్డి కేంద్రపెట్రోలియం శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కీలక నిర్ణయాలు తీసుకన్నారని చెప్పారు. అలాగే కేంద్ర సమాచార శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ప్రసార భారత చట్టాన్ని ప్రజాస్వామ్యాన్ని, ప్రతిపక్ష గళాన్ని వినిపించే విధంగా ఒక బలమైన చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలకు, పత్రికలకు కీలకమైన పాత్ర పోషించే అవకాశం కల్పించారని చెప్పారు.తెలంగాణ నుంచి దేశ రాజకీయాల్లో జైపాల్ రెడ్డి బలమైన ముద్ర వేశారని చెప్పారు. జైపాల్ రెడ్డి గారికి రాజకీయ ప్రత్యర్థులే గానీ శత్రువులు ఎవరూ లేరని ఆయన సిద్ధాంతపరమైన రాజకీయాలే తప్ప వారు ఏనాడూ పదవులను ఆశించలేదని అన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డును అందుకుని ఈ ప్రాంతానికే గౌరవం తీసుకొచ్చారని చెప్పారు. తెలంగాణ నుంచి గొప్పగా రాణించిన స్వర్గీయ పీవీ నరసింహారావు తర్వాత జైపాల్ రెడ్డి గారు చట్ట సభల్లో ఈ ప్రాంతానికి గుర్తింపు తెచ్చారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జైపాల్ రెడ్డి గారి పాత్ర విస్మరించలేనిదని వారు లేకపోతే తెలంగాణ వచ్చి ఉండేది కాదని అన్నారు. ఆయన సమయస్ఫూర్తి, అనుభవం, ఉభయ సభల్లో బిల్లును ఆమోదింప జేయడంలో అత్యంత కీలక పాత్ర పోషించిందని అన్నారు. రాజ్యసభలో సవరణలు ప్రతిపాదించినప్పుడు గానీ, కేంద్ర కేబినేట్‌లో గానీ జైపాల్ రెడ్డి చూపించిన చొరవ మరువలేనిదని చెప్పారు.సిద్ధాంతపరమైన రాజకీయాలకు సిద్ధాంతాలను నమ్మేవారు, పాటించేవారు, సిద్ధాంతాల కోసమే పనిచేసే వాళ్లు దేశ రాజకీయాల్లో తగ్గుతూ వస్తున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. ఇది దేశానికి, ప్రజాస్వామిక స్ఫూర్తికి ప్రమాదకమని, దేశం వేగంగా ప్రమాదం వైపు పయనిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామిక విలువలు తగ్గి పొలిటికల్ మేనేజ్‌మెంట్లు, పొలిటికల్ మేనేజర్స్ ఎక్కువయ్యారని కార్యకర్తలు పోయి వాలంటీర్స్ వచ్చారని కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్తుకు ప్రమాదకరమని అన్నారు. యూనివర్సిటీల్లో సిద్ధాంతపరమైన విద్యార్థి రాజకీయాలు రావాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశ రాజకీయాల్లో ధన ప్రభావం తగ్గాలని వ్యక్తిగత రాజకీయాలకంటే సిద్ధాంతపరమైన భిన్నాభిప్రాయాలు ఉండే రాజకీయాలు ప్రజాస్వామిక విలువలను కాపాడుతుందని అన్నారు. పీవీ నరసింహారావు, జైపాల్ రెడ్డిల స్ఫూర్తి తెలంగాణ రాజకీయాల్లో ఉండాలని వారి స్ఫూర్తితో అభివృద్ధి, సంక్షేమాన్ని సమతూకం చేసుకుంటూ ప్రభుత్వాన్ని నడిపిస్తామని తెలిపారు.

# గ్రామ అభివృద్ధి కమిటీలు హద్దులు దాటి చర్యలు చేపడతే

- చట్టం తన పని అది చేస్తూ వెళ్తుంది. చట్టం ఎవరికి చుట్టం కాదు
- కమిటీల పై గ్రామ ప్రజలకు న్యాయ విజ్ఞాన సదస్సు
- జిల్లా న్యాయసేవ అధికార సంస్థ నిజామాబాద్,






**నిజామాబాద్(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లాలో శనివారం నాడు తల్లారంపూర్ గ్రామం, ఎర్గట్ల మండల్,మోర్తాడ్ మండలం నిజామాబాద్.గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యుల వలన గ్రామ ప్రజలకు అనేక సమస్యలకు, అతిగా బహిష్కరనాలు, జరిమానాలు వంటి అంశాలు ప్రజల్లో ఎంతో దుఃఖాన్ని కలిగించే విధంగా చేస్తున్నాయి.(వి డి సి) కమిటీలు హద్దులు దాటి చర్యలు చేపడతే, చట్టం తన పని అది చేస్తూ వెళ్తుంది. చట్టం ఎవరికి చుట్టం కాదు ,(వి డి సి)లు ఏ రాజ్యాంగం ద్వారా వారు వేధించే హక్కులు ఉనాయి. ఏ ఆర్టికల్ లో ఉనాయి వారు ఇలా బహిష్కరించవచ్చు అని, ప్రశ్నిస్తూ.? బడుగు బలహీన వర్గాలకు మాత్రమేనా ఈ బహిష్కరణలు,(వి డి సి)లు అంటే ఇతర ప్రజలు సహాయ సహకారాలు అందించే విధంగా ఉండాలని తెలియపరిచారు,(వి డి సి)లు ఇప్పటికీ ఐన మారాలని హెచ్చరిస్తూ,జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్మన్ గా జిల్లా ప్రధాన న్యాయమూర్తి. జి వి ఎన్ భారత లక్ష్మీ తెలిపారు. అదే విధంగా జిల్లా పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య ఐ పి యస్ కూడా.(వి డి సి)సభ్యులు లకు వారు చేసే అక్రమాలను అదుపులో ఉంచుకోవాలని లేదా మీ యొక్క కుటుంబాల నుండి ఉద్యోగ రీత్యా పొరుగు దేశాలకు వెళ్లడానికి అనుమతులు ఇవ్వకుండా పాసుపోర్టు లను రద్దు చేస్తామని, అనేక రకాల చర్యలు తీసుకుంటూ, కేసులు కూడా తప్పవని తెలిపారు.(వి డి సి)లు అంటే మంచిని గ్రహించి, గ్రామ అభివృద్ధి కోసం పనులు చేయాలి కానీ అందులో ఉన్న చెడును ఉపయోగించి ప్రజలకు ఇబ్బందులు చేయరాదు అని చెప్పారు. ఏది ఏమైనా ఇక నుండి .(వి డి సి)లపై ఎలాంటి వివాదాలైన కేసులైన మా వద్దకు వేస్తే ఊరుకునే ప్రసక్తి లేదు. అలాగే మహిళలు కూడా(వి డి సి)ల అధ్యక్షతను వహించి, మంచి కోసం ఉపయోగపడే ల ఉండాలని చివరిగా కోరుతూ , అలానే అందరికి చట్టాలు అవగాహన ఉండాలని తెలియపరిచారు. జిల్లా జడ్జి,పోలీస్ కమీషనర్ ముందుగా యాస్ సి మాల సంఘం,గౌడ్ సంఘముల యొక్క గ్రామ అభివృద్ధి కమిటీల వల్ల బహిష్కరింపబడిన వారిని కలిసి , వారి సమస్యలును విని బాధలను అర్థం చేసుకొని , సమావేశంలో మాట్లాడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్ కం సెక్రటరీ (డి ఎల్ యస్ ఎ) నిజామాబాద్, జ్యూడిషియల్ ఆఫీసర్ ఆర్మూర్ జి ఉదయ్ భాస్కరరావు, స్టేట్ బార్ కౌన్సిల్ నిజామాబాద్ రాజేందర్ రెడ్డి, ఆర్మూర్ ఏసిపి వెంకట్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆర్మూర్ వివేకానంద రెడ్డి,సీఐలు ఎస్సైలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# టీం సంభవ ఫౌండేషన్ ఔదర్యం

**- 150 మంది నిరుపేద గిరిజన విద్యార్థులకు లక్ష రూపాయల విలువైన నోటు బుక్స్, బ్యాగులు స్టేషనరి పంపిణీ**





కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) భద్రాద్రి జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలోని తిప్పకుంటా, గట్టుమల్ల, బాబోజీతండా, కొత్తూరు, బట్టుతండా, ప్రాథమిక పాఠశాలల్లోని 150 మంది నిరుపేద గిరిజన విద్యార్థులకు టీం సంభవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు లక్ష రూపాయల విలువైన బ్యాగులు, నోటు పుస్తకాలు, స్టేషనరి ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ టీం సంభవ ఫౌండేషన్ సభ్యులు పాల్గొని విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో కన్స్ట్రక్షన్ స్పెషాలిటిస్ ఐటి సర్వీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చేయూతతో గట్టుమల్ల పంచాయతీ గంగమ్మకాలనీ లో 2 లక్షలతో అంగన్వాడీ భవనాన్ని ఏర్పాటు చేసిన సందర్భంలో వాలంటీర్ రూప్లా నాయక్ ఇక్కడి విద్యార్థులకు బ్యాగ్ లను అందించేలా చూడాలని కోరగా టీం సంభవ ఫౌండేషన్ తరపున విద్యార్థులకు బ్యాగ్స్, నోట్స్, స్టేషనరి అందించడంతో పాటుగా గంగమ్మ కాలనీ మధ్య గుంపు వారికి బట్టలు కూడా పంపిణి చేసినట్టు తెలిపారు. రాబోయే రోజుల్లో ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి జిల్లా ప్రజలకు తమ వంతుగా సహాయ, సహకారాలు అందించేందుకు ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా టీం సంభవ ఫౌండేషన్ సత్యప్రసాద్, పృథ్వి, పురుషోత్తం, దేవి మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, పిల్లలు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

## సుల్తాన్ పల్లి లోఅనాధ పిల్లల

# ఆశ్రమం ప్రారంభోత్సవం

- అనాధ పిల్లల కోసం ఆశ్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం
- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




**రాజేంద్రనగర్(ప్రశ్న న్యూస్)** అనాధ పిల్లల కోసం ఆశ్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్ పల్లి గ్రామంలో తల్లిదండ్రులు లేని అనాధ పిల్లల ఆశ్రమం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, అనాధాశ్రమం చైల్డ్ హేవెన్ ట్రస్ట్ డైరెక్టర్ రామచంద్ర, గ్రామ మాజీ సర్పంచ్ దండుఇస్తారి, ఎంపీటీసీ సభ్యులు సంగీత సిద్దులు ముదిరాజ్, చేతుల మీదుగా అనాధాశ్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ తల్లితండ్రులు లేని అనాధ పిల్లలకు చక్కని ఆశ్రమాన్ని ఏర్పాటు చేయడం కోసం కృషి చేసిన వారికి అభినందనలు తెలుపుతున్నామని తెలిపారు

. ఈ కార్యక్రమాలు ఎంతోమందికి బాసటగా నిలుస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చంద్ర రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు నీరటి తన్విరాజు, సుల్తాన్ పల్లి గ్రామ నాయకులు ప్రభాకర్ గౌడ్, ఆగి రెడ్డి, మాస్తి లక్ష్మయ్య, మల్లికార్జున్, రాజు గౌడ్, సిద్ధిక్, పాండురంగారెడ్డి, మైలారం రాజు, భీష్మ గౌడ్, కావలి పోచయ్య, ఎలక చర్ల బల్వంత్ రెడ్డి, దండు శివ, చాకలి నవీన్, చింటూ, అరుణ్ రెడ్డి,శివ గౌడ్, నీరటి మహేందర్, హరిచందర్, అప్రోచ్, కుమ్మరి అనిల్, నీ ముదిరాజ్, తేజ్ గౌడ్, మేకల రాకేష్, నీరటి సుధాకర్, తేరుపల్లి శ్రీనివాస్, మైలారం సిద్దు, తదితరులు పాల్గొన్నారు.


## ప్రజా సమస్యలను

# గాలికి వదిలేసిన కమిషనర్.

- మంథనిలో మున్సిపల్ అధికారి పై ఎన్నో ఆరోపణలు.
- పట్టణములో పారిశుద్ధ్య పనులను పట్టించుకోవడమే మానేశారు.



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని మున్సిపల్ పరిధిలోని ఆఫీస్ కు ఇటీవల బదిలీ పై వచ్చిన మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ అందుబాటులో ఉండడం లేదంటూ స్థానిక ప్రజలు ఆరోపణ చేశారు. ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయటం కానీ సమస్య మీద స్పందించటం లేదంటూ సంతోష్ ఆవేదన వ్యక్తం చేశారు, కార్యాలయంలో సమస్య ల పై పిర్యాదు చేస్తే స్పందించడం లేదంటూ ప్రజల ఆరోపణ. అసలే వర్ష కాలం... శానిటేషన్ , పారిశుద్ధ పనులను పర్యవేక్షించడం లేదని స్థానికులు ప్రజల ఆరోపణ. ప్లాస్టిక్ వ్యర్థాలు ప్లాస్టిక్ కవర్లు గురించి మంథని పట్టణంలో ప్రజలకు వ్యాపారస్తులకు అవగాహన కల్పించడం లేదంటూ ప్రజలు కోరుతున్నారు.వాటర్ ట్యాంక్ ల్లో శానిటేషన్ సరిగ్గా లేక ఇండ్లల్లోకి వచ్చే త్రాగునీరు మురికి నీళ్లుగా వస్తున్నాయి. అని ప్రజలు ఆవేదన .ఎప్పుడో ఒక్కసారి చుట్టం చూపుల కార్యాలయానికి వచ్చి ప్రజల సమస్యలను గాలికి వదిలేసాడు. అంటూ సంతోష్ ఆరోపణ పట్టించుకోకుండా వారి పట్ల కమిషనర్ మాట్లాడే విధానం వైఖరి సరిగా లేదని ప్రజలను చులకనగా చూస్తూ మునిసిపల్ లో కమిషనర్ పర్యవేక్షణ లేకపోవడంతో ఎలాంటి పర్మిషన్ లేకుండా సామాన్య ప్రజలను పట్టించుకోవడం మానేశాడు, లేదంటూ ప్రజల ఆరోపణ మున్సిపల్ ఆదాయానికి కొందరు గండి కొడుతున్నారు. అని ప్రజలు చర్చించుకుంటున్నారు మంథని మున్సిపల్ లో టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ కూడా లేకుండానే ప్లానింగ్ కు సంబంధించిన నియమ నిబంధనలు కూడా కరెక్ట్ గా పట్టించుకోవడం . మానేశారని ప్రజలు చర్చించుకుంటున్నారు పట్టణ అభివృద్ధిపై కమిషనర్ దృష్టి పెట్టడం మానేశారని ప్రజలు కోరుతున్నారు . ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కేవలం తన సొంత ప్రయోజనం కోసమే పనిచేస్తున్నాడు. అంటూ మున్సిపల్ కమిషనర్. పై కలెక్టర్కు ఫిర్యాదు చేసిన నాయిని సంతు. పట్టణ అభివృద్ధికి, సరైన న్యాయం చెయ్యటం రాజకీయ విశ్లేషకులు మేధావులు ప్రజలు చర్చించుకుంటున్నారు.

### ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాజెక్టులపై

# మంత్రుల భేటీ

**హైదరాబాద్** ఉమ్మడి వరంగల్ జిల్లాకి చెందిన మామునూరు ఎయిర్ పోర్ట్ విమానాశ్రయం, టెక్స్టైల్ పార్క్, భూగర్భ డ్రైనేజీ, భద్రకాళి ఆలయం, గ్రేటర్ వరంగల్ కి సంబంధించిన ఇతర సమస్యలు, ఔటర్ రింగ్ రోడ్డు ఎ రైల్వేల ప్రగతి మీద రివ్యూ సమావేశం జరిగింది.
ఈ రివ్యూ సమావేశానికి మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, వరంగల్ కి చెందిన ముఖ్యమైన ప్రజాప్రతినిధులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మంత్రుల బృందానికి అధికారులు సమగ్ర వివరాలు అందజేసారు.

## ప్రభుత్వ విప్ శ్రమ దానం

**డోర్నకల్** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ శ్రమదానం చేశారు. మున్సిపల్ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణం అపరిశుభ్రంగా ఉండటం తో కాంగ్రెస్ కార్యకర్తల తో కలిసి చెత్తను తొలగించారు. కాంగ్రెస్ కార్యకర్తలు తమ ఊర్లలో స్వచ్ఛందంగా తమ పరిసరాలను శుభ్రం చేసుకొనే కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన సూచించారు.

లయంలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

మంచిర్యాల,: ఆలయంలో దొంగతనానికి పాల్పడిన దొంగను పోలీసులు అరెస్టు చేశారు. జన్నారం మండల కేంద్రంలోని కేతేశ్వర కంకాలమ్మ ఆలయ సముదాయంలోని శివాలయంలో దొంగతనానికి పాల్పడిన అశోక్ ని అరెస్టు చేసినట్లు లక్షెటిపేట సిఐ రమణమూర్తి, జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు.

## చికిత్స పొందుతూ యువతి మృతి

చెన్నూరు, : రామకృష్ణ పూర్ కు చెందిన లావణ్య తండ్రి సత్యంతో కలిసి పెద్దపల్లికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా పెద్దపల్లి మండలం అప్పన్నపేట వద్ద ఈనెల 15న జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి సత్యం అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాల పాలైన లావణ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందినట్లు ఎస్సై మల్లేష్ తెలిపారు.

## బెజ్జూరు-చింతలమానేపల్లి మధ్య తెగిన రోడ్డు..

బెల్లంపల్లి, : కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండలం మొగవెల్లి మరియు చింతలమానేపల్లి మండలం కోయపల్లి గ్రామాల మధ్య ఉన్న రోడ్డు ఇటీవల కురుస్తున్న వర్షాలకు శనివారం పూర్తిగా తెగిపోయింది. కల్వర్ట్ వద్ద రోడ్డుకు గండి పడి భారీగా నేల కొట్టుకుపోయింది. ఈ రోడ్డు తెగిపోవడం వల్ల రెండు మండలాల ప్రజలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. అధికారులు తక్షణమే స్పందించి రహదారిని పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు.

### కాగజ్‌నగర్‌లో ఫర్టిలైజర్ షాపులపై

# కలెక్టర్ తనిఖీలు



కాగజ్‌నగర్,: కాగజ్‌నగర్ పట్టణంలో కొమురంభీం జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దౌత్రే, సబ్ కలెక్టర్ శ్రద్ధ శక్లా శనివారం ఫర్టిలైజర్ షాపులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎరువుల నాణ్యత, ధరలు, లైసెన్స్ లేదని గట్టి పరిశీలన చేసి, డీలర్లను నియమాలు పాటించాలని హెచ్చరించారు. స్టాక్ రిజిస్టర్లు, ఇన్వాయిస్లు పరిశీలించి, ఉల్లంఘనలకు కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. రైతుల హితాన్ని కాపాడేందుకు ఇలాంటివి కొనసాగుతాయని కలెక్టర్ తెలిపారు.

### ఆన్ లైన్ తరగతులు

## ప్రారంభించిన ఎమ్మెల్యే కలెక్టర్



మానకొండూరు, : విద్య ద్వారా మాత్రమే పేదరికంను నిర్మూలించవచ్చని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. ఇల్లంతకుంట మండలం రహింఖాన్ పేట గ్రామంలో శనివారం తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆన్ అకాడమీ ద్వారా ఆన్ లైన్ తరగతులను స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు రక్షణ

జగిత్యాల, : భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు రక్షణ, భరోసా ఉంటుందని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో శనివారం భరోసా సెంటర్ యొక్క పని తీరు, బాదిత మహిళలకు అందుతున్న సేవల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, భరోసా సెంటర్ కో-ఆర్డినేటర్ అనూష, లీగల్ అడ్వయిజర్ మౌనిక, భరోసా సిబ్బంది సుజాత, ప్రతిబ, సునీత, లక్ష్మీ పాల్గొన్నారు.

### శాతవాహన యూనివర్సిటీలో

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన మంత్రి

కరీంనగర్, : కరీంనగర్ పట్టణంలోని శాతవాహన యూనివర్సిటీ లో శనివారం ఎగ్జామినేషన్ బ్రాంచ్ ఒకటో అంతస్తు , నూతన హాస్టల్ భవన శంకుస్థాపన చేసిన తెలంగాణ రవాణా, బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నవెంకటరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కడుపు నొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య

పెద్దపల్లి, : కడుపు నొప్పి భరించలేక ఓ వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలంలో జరిగింది. పెద్దాపురానికి చెందిన దాడి మల్లయ్య (71) కరీంనగర్ ఆదర్శనగర్లో అద్దె ఇంట్లో ఉండి భవనాలకు నీళ్లు తడిపే పని చేసేవాడు. కొన్ని రోజులుగా కడుపు నొప్పితో బాధపడుతూ ఇటీవలే ఇంటికి వచ్చాడు. గ్రామ శివారులో తుమ్మచెట్టుకు ఉరేసుకుని మృతి చెందాడు.

# డస్ట్ బిన్స్ ఎక్కడ..?

వేములవాడ, : వేములవాడ పట్టణంలోని పాత మార్కెట్ ప్రాంతంలో రోడ్డుపై చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా చౌరస్తాలో చెత్త వేసే బుట్టలు లేకపోవడంతో స్థానికంగా ఉండే కొందరు ఇళ్లలోని వ్యర్థాలను రోడ్డుపైనే పడేస్తున్నారు. దీంతో ఆ పరిసర ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతూ అసౌకర్యం కలుగుతుందంటున్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే చెత్తను తొలగించి, క్లీన్ చేయాలని స్థానిక ప్రజానీకం మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

## దుమ్ముగూడెం సీఐ అశోక్ కు డీఎస్పీగా ఉద్యోగోన్నతి



భద్రాచలం, : దుమ్ముగూడెం సీఐగా విధులు నిర్వర్తిస్తున్న బొడ్డు అశోక్ కు ప్రభుత్వం డీఎస్పీగా ఉద్యోగోన్నతి కల్పించింది. మావోయిస్టుల ఏరివేతలో ప్రతిభ కనబరిచినందుకు యాక్సలేటరీ ప్రమోషన్ ను కల్పించారు. అశోక్ 2007 బ్యాచ్ ఎస్ఐగా ఉద్యోగంలో చేరారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచి 2017లో సీఐగా ప్రమోషన్ తో పాటు 2021లో కఠిన సేవ, 2023 యంత్రిక సురక్ష సేవ, 2024లో ముఖ్యమంత్రి శౌర్య పురస్కారాలను అందుకున్నారు.

## పేలిన రిఫ్రిజిరేటర్.. తప్పిన ప్రమాదం

పాలేరు, : రిఫ్రిజిరేటర్ పేలిపోయి ఇంట్లో మంటలు చెలరేగిన ఘటన ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. స్థానికుల వివరాలు ప్రకారం. నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామానికి చెందిన నెల్లూరి వెంకట నరసయ్య ఇంటిలో షార్ట్ సర్క్యూట్ తో ఒక్కసారిగా రిఫ్రిజిరేటర్ పేలింది. వెంటనే కుటుంబ సభ్యులు అప్రమత్తమై కరెంటును ఆఫ్ చేయడంతో పెను ప్రమాదం తప్పింది.

### ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక

## అధికారిగా సురేంద్ర మోహన్

కొత్తగూడెం, : రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి జిల్లాల వారీగా సీనియర్ ఐఏఎస్ లను ప్రత్యేక అధికారులుగా నియమించింది. గతంలో వీరిని నియమించినా కొన్ని మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇందులో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ప్రత్యేకాధికారిగా సురేంద్ర మోహన్ ను నియమించారు. ఆయన గతంలో ఖమ్మం జాయింట్ కలెక్టర్ గా విధులు నిర్వర్తించడమే కాక కొన్నాళ్ల పాటు ప్రత్యేక అధికారిగా కూడా వ్యవహరించారు.

## బోనకల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన సీపీ

అశ్వారావుపేట, : బోనకల్ పోలీస్ స్టేషన్ ను శనివారం సీపీ సునీల్ దత్ ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, విచారణలో వున్న కేసులు, చార్జిషీట్, ఫంక్షనల్ వర్టికల్స్, %ఎ=మీా%, జనరల్ డైరీ రికార్డులు, కేసుల్లో వున్న వాహనాలను పరిశీలించారు. రాష్ట్ర సరిహద్దుల నుంచి అక్రమ రవాణాను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు

## పంపిణీ చేసిన కార్పొరేటర్

ఇల్లందు, : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో శనివారం ఖమ్మం 50వ డివిజన్ చెందిన లబ్ధిదారులకు కార్పొరేటర్ రాపర్తి శరత్ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదల సొంతింటి కల నేరవేరుతుందని పేర్కొన్నారు. నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇచ్చిన హామీకి కట్టుబడి ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ప్రభుత్వం చొరవ చూపిందని చెప్పారు.

## పరిసరాల పరిశుభ్రత సమాజంలో అందరి భాధ్యత

డోర్నకల్,: మరకల మండలంలో జరిగిన శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్న డోర్ణకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డా. రామచంద్రనాయక్ మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం మంచిగా ఉంటుందని, దోమలు, అంటువ్యాధులు నివారించవచ్చునని ఆయన తెలిపారు. ఇది ప్రజల సంక్షేమానికి చాలా అవసరమన్నారు.

## నిలిచిపోయిన విద్యుత్ ఉత్పత్తి

భూపాలపల్లి, : జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో శనివారం బాయిలర్ ట్యూబ్ లీకేజ్ తో 500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. అధికారులు మరమ్మతు పనులు చేపట్టారు. విద్యుత్ ఉత్పత్తి నిలిచి పోవడంతో భారీగా నష్టం వాటిల్లింది.

## కార్గిల్ దివాస్ సందర్భంగా నివాళులు

ములుగు, : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో దేశ రక్షణ కోసం కార్గిల్ యుద్ధంలో వీరోచితంగా పోరాడి వీర మరణం పొందిన అమర జవాన్లకు కార్గిల్ దివాస్ సందర్భంగా శనివారం అమర జవాన్ స్థూపం వద్ద అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీసులు, విద్యార్థులుఘన నివాళులర్పించారు. మాజీ సైనికులు, దేశ రక్షణ కోసం పోరాడి మరణించిన ఆర్మీ జవాన్ల త్యాగాలను ఎప్పటికి మరిచిపోమని, వారి కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.

### ఎడతెరిపి లేని వర్షాల కారణంగా

## ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలి



పరకాల,: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సూచించారు. ఆయన ఆదేశాల మేరకు మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ వార్డులో ప్రజలతో మాట్లాడుతూ సమస్యలు తెలుసుకుంటున్నారు. శిథిల గోడల దగ్గర, చెట్ల క్రింద, ట్రాన్స్ఫార్మర్ల దగ్గర ఉండవద్దని, తడిచేతులతో స్విచ్‌లను తాకకూడదని హెచ్చరించారు.

### రాయికోడ్ ప్రాంతీయ ప్రజలకు

## ఎస్ఐ చైతన్య కిరణ్ ముఖ్య సూచనలు

నారాయణఖేడ్,: గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల రాయికోడ్ మండలంలోని కూసూనూర్ గ్రామ శివారులో వాగు నీరు చేరడంతో రాయికోడ్ చౌరస్తా నుంచి రాఘపూర్ వెళ్ళే రహదారి పూర్తిగా నీటమునిగింది. ఈ దారిలో వాహనాలు వెళ్లేందుకు అవకాశం లేకపోవడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శనివారం రాయికోడ్ ఎస్ఐ చైతన్య కిరణ్ తెలిపారు.

## దేశ సైనికులే నిజమైన హీరోలు: కలెక్టర్

సంగారెడ్డి, : దేశ సైనికులే నిజమైన హీరోలని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో అమరులైన సైనికుల స్మరించుకొనిందికే దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ సైనికులు పాల్గొన్నారు.

### టాటా సంస్థ ఆధ్వర్యంలో

## పటాన్చెరు ఐటిఐలో నూతన కోర్సులు



పటాన్‌చెరు, : ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలను టాటా సంస్థ సహకారంతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా తీర్చిదిద్దుతుందని. ఆధునిక పారిశ్రామిక రంగానికి అనుగుణంగా నూతన కోర్సులు ప్రారంభించడంతోపాటు ప్రాంగణ నియామకాల ద్వారా ప్రముఖ పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యేమహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోనిఐటిఐ ప్రాంగణంలో నూతన కోర్సులకు సంబంధించిన బ్రోచర్ ను శనివారం ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

## మా టీచర్ మాకే కావాలని పాఠశాలలో బైకట్ చేసిన షాపూర్ విద్యార్థులు

ఆందోల్,: నాగల్ గిద్ద మండలానికి చెందిన షాపూర్ పాఠశాలలో గత కొంతకాలంగా వర్క్ అడ్జెస్ట్మెంట్ కింద విధులు నిర్వహిస్తున్న బస్వా ప్రభు అనే టీచర్‌ను ఇరక్‌పల్లి లాస్కరి తండాకు బదిలీ చేశారు. దీంతో అక్కడి విద్యార్థులు ఆయన మళ్లీ మా పాఠశాలలోనే ఉండాలంటూ ఈరోజు పాఠశాల బహిష్కరణ చేశారు. తల్లిదండ్రులు కూడా టీచర్ మాకే కావాలని పై అధికారులను కోరుతున్నారు.

### కోహీర్ కమీషనర్‌గా

## బాధ్యతలు చేపట్టిన సుభాష్ రావు

జహీరాబాద్,: సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ పురపాలక సంఘం కమిషనర్ రమేష్ కుమార్ ఆరోగ్య కారణాలతో సుదీర్ఘ సేవలపై విరమించారు. ఈ నేపథ్యంలో జహీరాబాద్ కమిషనర్ డి. సుబాష్ రావు దేశ్ముఖ్ శనివారం ఉదయం కోహీర్ పురపాలక సంఘం కమిషనర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించారు.ద

## కోదండ రామపురంలో ఇల్లు దగ్ధం



కోదాడ, : మునగాల మండలం కోదండ రామపురంలో దార్ల లాలయ్య ఇంట్లో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి ఇల్లు దగ్ధమైంది. ఇంట్లో ఉన్న టీవీ, ఫ్యాన్, బస్తా బియ్యం, 10వేల రూపాయల నగదు, ఇంట్లో వాడుకునే వస్తువులు దగ్ధమయ్యాయి. ఇంట్లో ఉన్నవారు అప్రమత్తం కావడంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. నిరుపేద ఆయన లాలయ్యకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## కేటీఆర్ పై అద్దంకి దయాకర్ ఫైర్

తుంగతుర్తి,: బీఆర్ఎస్ ఎమ్మెల్యే వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ మండపడ్డారు. ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ దళితుల గురించి బిఆర్ఎస్ మాట్లాడుతుంటే విడ్డూరంగా ఉంది అని అన్నారు. దళితులను ఏ విధంగా మోసం చేశారు. దళితుల నిధులు ఏ విధంగా కొల్లగొట్టారు. ఇవన్నీ చూసుకొని మాట్లాడండి అని అన్నారు.

## ప్రైమరీ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేసిన కలెక్టర్

యాదగిరిగుట్ట, : యాదాద్రి జిల్లా యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. యాదగిరిగుట్ట లో ప్రైమరీ హెల్త్ సెంటర్ నిఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా విధుల పట్ల నిర్లక్ష్యంగా సీనియర్ అసిస్టెంట్ రాజా వంశీ , సీనియర్ అసిస్టెంట్ దీపక్ కు ల్యాబ్ టెక్నీషియన్ సుగుణ రాజ్ కి కలెక్టర్ షోకాజు నోటీసులు జారీ చేశారు.

## 29న వలిగొండలో సీపీఐ జిల్లా నాలుగవ మహాసభ



ఆలేరు,: తుర్కపల్లి మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా ఈనెల 29న వలిగొండలో జరుగుతున్న సిపిఐ జిల్లా నాల్గవ మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ మండల కేంద్రంలో కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. జిల్లాలో ఉన్నటువంటి సమస్యలపై జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు తీర్మానాలు చేసి కార్యాచరణ రూపొందించుకొని పోరాటాలు నిర్వహిస్తానని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సిలువేరు దుర్గయ్య, కాశబోయిన పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కాషాయం కోటలో "కన్నయ్య"కి సన్మానం:ఈటెల

**అలుపెరగని వీరుడుకి సన్మానం.జాతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన కృష్ణ మాదిగ**

**ఎన్ని అవరోధాలు ఎదురైనా అదరలే బెదరలే,మౌనంతో మనస్సులు గెలిచిన సాహసోపేతమైన వీరుడు**



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) అలుపెరగని బాటసారి ఓ జాతికి పెద్దన్నగా నిలిచి పోరాట బావుటా ఎగురవేశారు. మూడున్నరదశాబ్దాల పోరాటమే ఈ గెలుపు అని చిరుమందహాసంతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు,పద్మా శ్రీ మందకృష్ణ మాదిగ బోయిన్ పల్లిలో "మల్లారెడ్డి గార్డెన్స్ లో భాజపా నాయకులు ఏర్పాటు చేసిన"అలాయ్,బలాయ్ "కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ వర్గీకరణ కోసం ఎందరో జాతి బిడ్డల బలిదానం,పోరాట ఫలితమే రేపటి నా జాతి బిడ్డల జీవితాల్లో వెలుగులు నింపే ప్రక్రియా ఆసన్నమైందన్నారు.మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ తెలంగాణ జాతి గర్వించదగ్గ బిడ్డ.జాతి కోసం పోరాడి లక్ష్యాన్ని ముద్దాడిన బిడ్డ.ఎవరెస్టు అంత ఎత్తు ఎదిగిన జాతి మహోన్నత నేత మందకృష్ణ.ఒక పక్క జాతి కోసం,మరోపక్క ఎస్సీ,బిసి, మైనారిటీ సమస్యల పై పోరాటంలో మీలాంటివారు ఈ సమాజానికి అవుసరమని, అలాగే మీ ప్రతి పనిలో మీకు తోడుగా మేముంటామని ఈటల రాజేందర్ ఎంపీ, మల్కాజిగిరి అలాయ్ బలాయ్ కార్యక్రమంలో పేర్కొన్నారు.మంద కృష్ణ చరిత్ర గురించి కొత్తగా చెప్పుకోవాల్సిన అవసరం లేదంటునే ఆయన జాతి కోసం చేసిన పోరాటం గురించి వివరించారు.తెలంగాణ గడ్డమీద ఆయన తెలవని వ్యక్తి ఉండరు.మందకృష్ణ ఆశయం నెరవేర్చడంలో సికింద్రాబాద్ పార్లమెంటు సభ్యులు కిషన్ రెడ్డి ఎంతో ప్రయాసపడ్డారు.1986 లో మందకృష్ణతో మొదటిసారి పరిచయమైన విషయం గుర్తు చేశారు.ఆయన సొంత ఊరు శాయంపేటలో నేను కోళ్ల ఫారం (వ్యాపారం) మొదలుపెట్టాను(పురుషోత్తం) ఆయనకు గురువు లాంటివారు నాకు సుపరిచితులు అన్నారు.తరువాత పసిపిల్లలకు గుండె ఆపరేషన్ల కోసం పోరాడేటప్పుడు ఆయన మళ్ళీ కలిశారు.చిన్నపిల్లలకు ఇబ్బందులు వస్తే మరణమే శరణమా అంటూ,ఇంత దుర్మార్గంగా ఉంటుందా అంటూ ట్యాంకు బండిమీద పెద్ద యుద్ధమే చేశాము. ఆరోజు చనిపోయిన అబ్బాయి మా నియోజకవర్గం శనిగరంకి సంబంధించిన పిల్లావాడు. బాబు మరణాంతరం శవాన్ని తల్లిదండ్రులకు అప్పగించినప్పుడు వారు కార్చిన కన్నీరు,పడిన వ్యధను చూసి దీనికి శాశ్వత పరిష్కారం కల్పించాలని అప్పుడు అనుకున్నామని గుర్తు చేశారు.ఆనాటి పోరాటానికి స్పందించిన ప్రభుత్వం "ఆరోగ్య శ్రీ" పథకానికి నాంది పలికేలా చేసింది.మనం పొందుతున్న అనేక సంక్షేమ పథకాలు పోరాటాల ద్వారా వచ్చినవి తప్ప ప్రభుత్వాలు ప్రేమతో ఇవ్వలేదు.వికలాంగులు, వృద్ధుల పెన్షన్ కోసం లక్షలాది మందితో సమావేశాలు ఏర్పాటు చేసిన వ్యక్తి మందకృష్ణ మాదిగ.ఒక వ్యక్తిగా అంతమందిని కదిలించిన గౌరవం ఆయనకే దక్కుతుంది.ఒక జాతి కోసం, 30 ఏళ్లు ఉద్యమాన్ని కొనసాగించడం ఎంత కష్టమో నాకు తెలుసు.జాతి కోసం పోరాడి గమ్యాన్ని ముద్దాడిన ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగ.ఈ జాతి సమస్య పరిష్కారం కోసం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవ తీసుకొని నరేంద్ర మోడీని కలిశారు. ప్రధాని వెంటనే స్పందించి. ఈ దేశానికి సంపద సృష్టించే జాతి,అణిచివేతకు గురయ్యే జాతి,ఇప్పటికి కూడా అంటరాని వారిగా చిత్రీకరిస్తున్న ఈ సమాజంలో అలాంటి జాతిని ఐక్యం చేసి ఉద్యమాలు చేస్తే,ఇంత పెద్ద ఉద్యమాన్ని,ఆ జాతిని పట్టించుకోకపోతే ఎలా అని భావించి ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా ఈ అంశం మీద మాట్లాడి పరిష్కారం చూపించారు. తాను ఎల్బీ స్టేడియానికి వచ్చి,సమస్య పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో అక్కున చేర్చుకొన్న మహా నాయకుడు నరేంద్ర మోడీ.ఆరోజు భావోద్వేగంతో మోడీ కళ్ళల్లో నుంచి నీళ్లు వచ్చిన విషయం సభలో అందరికి గుర్తు చేశారు.ఆకలి దుఃఖాన్ని అనుభవించిన బిడ్డ,పేదరికం తెలిసిన ముద్దు బిడ్డ ముఖ్యమంత్రి,ప్రధానమంత్రి అయితే ఎట్లా ఉంటదో పనిలో చూపించారు మోడీ.అక్కున చేర్చుకొని వారి కళ్ళలో నీళు తిరిగినప్పుడు మా అందరి కళ్ళు చెమ్మగిల్లాయి.ఆ తదుపరి ఆశయం నెరవేరింది. ఈ ఉద్యమం నడిపిన మందకృష్ణకు"పద్మశ్రీ అవార్డు" ఇచ్చి గౌరవించడం ఈ జాతికి దక్కిన గౌరవంగా మనం భావించాలన్నారు.తన లక్ష్యం నెరవేరింది కాబటి ఏ రాజ్యసభ సభ్యులుగానో అవుతారు అని నేను అనుకున్నాను,కానీ మందకృష్ణ ఒక్కటే మాట చెప్పారు ఈ జాతి ఇంకా అనేక సమస్యలతో సతమతమవుతుంది వాటి పరిష్కారం కోసం నేను పాటుపడతా అని చెప్పారు. పెన్షన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడం



కోసం తన ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు.తనకోసం జీవించేవాడు ఈగ కంటే హీనమైనవాడు.నలుగురు కోసం జీవించేవాడు హిమాలయాల కంటే గొప్పవాడు.అలాంటి మనిషి మన మందకృష్ణ మాదిగ అని పొగిడారు.మందకృష్ణ మాదిగ తెలంగాణ గర్వించదగ్గ బిడ్డ. మీ జీవితం ఆదర్శమైనది.సంపూర్ణ ఆరోగ్యంగా ఉండి, పేదల సమస్యల పరిష్కారం కోసం ముందుండి నడిపించాలని కోరుతున్నాము.మీకు అండగా తోడుగా ఎప్పుడు ఉంటామని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నానని తెలిపారు.బోయిన్ పల్లి మల్లారెడ్డి గార్డెన్స్ లో జరిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీల అలై భలై కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,అలయ్ బలయ్ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగని మాధవరం కాంతారావు మిత్ర మండలి ఆధ్వర్యంలో సన్మానం చేశారు. కాంతారావు,వెంకటేష్, అశోక్,వరంగల్ శీనన్న, మిట్టపల్లి సురేందర్,గంగమ్మ,కంటోన్మెంట్ బోర్డు సివిల్ మెంబర్ భానుక నర్మదా, భాజపా సీనియర్ నేతలు భానుక మల్లికార్జున్, బి.ఎన్.శ్రీనివాస్ తదితరులుపాల్గొన్నారు.పార్టీలకు అతీతంగా సన్మానం: భారసా సీనియర్ నాయకులు ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ నేతృత్వంలో కర్రె జంగయ్య, మట్టి శ్రీనివాస్ తదితరులు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మా శ్రీ మందకృష్ణ మాదిగకు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను సన్మానించారు.

## షార్ట్ సర్క్యూట్తో మోటర్ సైకిల్ దగ్ధం



వాజేడు (ప్రశ్న న్యూస్ ) ములుగు జిల్లా వాజేడు మండలం ఏడు చర్లపల్లి కొత్తూరు గ్రామంలో విద్యుత్ షాట్ సర్క్యూట్ కారణంగా ఒక మోటార్ సైకిల్ పూర్తిగా దగ్ధం అయింది. ఏడుచర్లపల్లి కొత్తూరు గ్రామానికి చెందిన వాసం ఆదినారాయణ పనిమీద బయటకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి తన ఇంటి పాకలో మోటార్ సైకిల్ పార్కు చేసిన కొద్దిసేపటికి షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగాయి మంటలు ఒక్కసారిగా వ్యాపించి పెట్రోల్ ట్యాంకు వద్ద చల్లరేగడంతో మోటార్ సైకిల్ పూర్తిగా దగ్ధమైంది మంటలు చుట్టుపక్కల వారికి ఆందోళన కలిగించాయి. ఈ ఘటనలో పెద్ద ప్రమాదమే తప్పినప్పటికీ ఆర్థిక నష్టం జరిగింది.

## అర్హులైన వారికి

## ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి

- అనర్హులకు ఇవ్వడం సరైనది కాదు
- ప్రతిష్టాత్మకమైన ప్రభుత్వ పథకాన్ని కొంతమంది అభాసుపాలు చేస్తున్నారు
- పారదర్శకత లేనట్లయితే సంబంధిత అధికారులను బాధ్యులను చేయాలి
- ఎన్ హెచ్ ఆర్ సి. సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మెహేందికార్ సందీప్



**సూర్యాపేట టౌన్(ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిరుపేదలకు, గూడులేని నిరాశ్రయులకు ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించి ఇవ్వాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి తనదైన శైలిలో ప్రయత్నాలు చేస్తుంటే రాష్ట్రంలో చాలా చోట్ల అధికార పార్టీ పేరిట ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయడానికి కొందరు కంకణం కట్టుకున్నారని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మెహిందీకార్ సందీప్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షురాలు పిడమర్తి నాగేశ్వరితో కలిసి సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లను ఎంపిక చేయడం సరికాదని అసలైనటువంటి నిరుపేదలకు, ఒంటరి మహిళలకు చెందాల్సినటువంటి ఇండ్లను స్థానికంగా ఉన్నటువంటి కొందరు నాయకులు, ఎంపిక చేసి అధికారులు కుమ్మక్కై కార్లు , లక్షల రూపాయలు విలువ చేసే భూములు ఉన్నటువంటి వ్యక్తులకు కేటాయిస్తున్నారని అక్కడక్కడ ఒకే ఇంట్లోనే రెండు ఇండ్లు కూడా కేటాయించి నిజమైన అర్హులకు అన్యాయం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పారదర్శకత లేనట్లయితే సంబంధించిన అధికారులని బాధ్యులని చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల సెలక్షన్ కమిటీకి సంబంధించిన అధికారుల జాబితాను తీసుకునే ప్రయత్నం చేస్తున్నామని ఆయన అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రిని, మంత్రులను, ఎమ్మెల్యేలను అప్రతిష్టపాలు చేయడానికి అధికార పార్టీ పేరిట కొంతమంది ప్రయత్నాలు చేస్తున్నట్లు పలువురు రాష్ట్ర ప్రజలు చర్చించుకుంటున్నారని ఆయన తెలిపారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు విచారణ జరిపి అర్హులైన వారికే ఇండ్లను కేటాయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కోటాచారి, అధికార ప్రతినిధి నామ వేణు, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు నెల్లుట్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## డా. నరేష్ కుమార్ గజ్జలకు

## "మోస్ట్ పాపులర్ వైశ్య మేల్" అవార్డు



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** గచ్చిబౌలిలోని ప్రధాన్ కన్వెన్షన్ లో శనివారం నిర్వహించిన వైశ్య లైమ్‌లైట్ అవార్డ్స్ కార్యక్రమంలో టిఎక్స్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డా. నరేష్ కుమార్ గజ్జల 2025 సంవత్సరానికి మోస్ట్ పాపులర్ వైశ్య మేల్ అవార్డును అందుకున్నారు. వైశ్య సమాజంలో విశిష్ట ప్రతిష్ఠ కలిగిన ఈ అవార్డ్స్ కార్యక్రమాన్ని ఎమ్మాడి ఆవిష్కరించారు. నిష్పక్షపాతమైన, నాణ్యత ఆధారిత ఓటింగ్ విధానం ద్వారా విజేతలను ఎంపిక చేశారు, ఇది ప్రజాభిప్రాయానికి నిఖార్సైన అద్దంపట్టే విధంగా సాగింది. డా. నరేష్ న్యూరోసర్జరీ రంగంలో చేసిన విశేష సేవలు, రోగుల పట్ల ఆయన చూపిన మానవత్వం, కమ్యూనిటీ ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఆయన కృషి ఈ అవార్డు అందుకోడానికి ప్రధాన కారణాలయ్యాయి. ఈ గౌరవాన్ని టిఎక్స్ హాస్పిటల్స్ గర్వంగా పంచుకుంటోంది, ఎందుకంటే డా. నరేష్ మా సంస్థకు చెందిన వారు. తన వైశ్య సమాజంలో ఉత్తమ వైద్యుడిగా గుర్తింపు పొందడం మాకెంతో గర్వకారణం. ఇది ఆయన చికిత్సా నైపుణ్యం, మానవీయ సేవాభావం, కమ్యూనిటీకి ఇచ్చిన విలువైన కృషికి నిదర్శనంగా నిలిచిందని ఆస్పత్రి యాజమాన్యం ప్రకటించింది. ఈ అవార్డ్స్ కు సుమధుర ఫౌండేషన్ ప్రధాన స్పాన్సర్‌గా వ్యవహరించింది. అదేవిధంగా మణేపల్లి జ్యువెల్లర్స్, వాసవి కన్స్ట్రక్షన్స్ , ఓ ఎం ఎస్ వ్యవస్థాపకులు వంటి ప్రముఖ వ్యాపారవేత్తల మద్దతుతో ఈ కార్యక్రమం మరింత ఘనతను సంతరించుకుంది. ఈ కార్యక్రమం వైశ్య సమాజపు ప్రతిభ, విశ్వాసం, మరియు పరంపరల విలువలకు అద్దం పట్టేలా అత్యంత అర్థవంతంగా కొనసాగింది.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలను

# తీవ్రంగా ఖండిస్తున్నాం

- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు : ల్యాగల దేవయ్య



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** హుజురాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ బోయినిపల్లి మండలాధ్యక్షులు ల్యాగల దేవయ్య అన్నారు.ఈ సందర్భంగా దేవయ్య మీడియాతో మాట్లాడుతూ, "ప్రజాస్వామ్యంలో ముఖ్యమంత్రిపై ఇలాంటి అసభ్యకర వ్యాఖ్యలు చేయడం అప్రజాస్వామికం, సీఎం గౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన కౌశిక్ రెడ్డి పై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.అలాగే, కాంగ్రెస్ పార్టీపై జరుగుతున్న అప్రజాస్వామ్య దాడులు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని దేవయ్య హెచ్చరించారు.

## శత్రుత్వం నుంచి స్నేహ హస్తం వరకు...

**న్యూఢిల్లీ :** దేశంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వంలో నరేంద్రమోదీ కూడా వరుసగా మూడోసారి ప్రధాని అయ్యారు. పడింత్ జవహర్‌లాల్ నెహ్రూ రికార్డు సమం చేశారు. అయితే మోదీ ప్రధాని అయిననాటి నుంచి అనుసరిస్తున్న విదేశాంగ విధానంతో అనేక దేశాలు భారత్‌కు మిత్ర దేశాలయ్యాయి. నరేంద్రమోదీ విశ్వగురువుగా కీర్తి అందుకుంటున్నారు. అనేక దేశాలు తమ అత్యున్నత పురస్కారాలతో సత్కరించాయి. అయితే మన పక్కనే ఉన్న ద్వీప దేశం మాల్దీవులు మాత్రం చైనాను నమ్ముకుని మనతో శత్రుత్వం పెంచుకుంది. ఆ దేశ అధ్యక్షుడిగా మహ్మద్ మెయిజ్జు ఎన్నికయిన తర్వాత ఇండియా గోబ్యాక్ నినాదం అందుకున్నారు. దీంతో మోదీ కూడా మాల్దీవులకు షాక్ ఇచ్చారు.మహ్మద్ మెయిజ్జు మాల్దీవులు అధ్యక్షుడ అయ్యాక.. ఆయన భారత వ్యతిరేక విధానాలు అనుసరించడం మొదలు పెట్టారు. అతకుముందు భారత్, మాల్దీవులు మధ్య మంచి స్నేహం ఉండేది. అనేక మంది భారతీయులు ద్వీప దేశానికి హాలిడే ట్రిప్ వెళ్లేవారు. పూర్తిగా పర్యాటకంపై ఆధారపడిన మాల్దీవులకు భారత్ పర్యాటకులతోనే 50 శాతం ఆదాయం వచ్చేది. అయితే మొయిజ్జు మాత్రం తన మంత్రులతో మోదీని తిట్టించడమే కాకుండా ఇండియా గోబ్యాక్ నినాదం అందుకున్నారు. దీంతో మిత్రుత్వం కాస్త శత్రుత్వంగా మారింది. మోదీ మాల్దీవులను ఒక్క మాట కూడా అనకుండా మన లక్ష్యద్వీప్‌కు వెళ్లి.. అక్కడి బీచ్‌లో గడిపారు. ఈమేరకు ఫొటోలు, వీడియోలను ఎక్స్‌లో పోస్టు చేశారు. మన లక్ష్య ద్వీప్ చాలా అందంగా ఉందని క్యాప్షన్ ఇచ్చారు. దీంతో మాల్దీవులు వెళ్లే టూరిస్టులు తమ ట్రిప్‌లు క్యాన్సిల్ చేసుకున్నారు. దీంతో మాల్దీవులు ఆదాయం భారీగా పడిపోయింది.చైనాను నమ్ముకున్న మెయిజ్జు.. తీవ్రంగా మోసపోయాడు. డ్రాగన్ స్నేహం ఎప్పటికైనా ప్రమాదమే అని గుర్తించారు. దీంతో మళ్లీ భారత్‌తో స్నేహానికి అనేక ప్రయత్నాలు చేశారు. మాల్దీవులు అధికారులు ముంబైతోపాటు అనేక నగరాల్లో పర్యటించి టూరిస్టులకు స్వాగతం పలికారు, ఆఫర్లు ప్రకటించారు. ఇక మహ్మద్ మెయిజ్జు అయితే నేరుగా ప్రధాని మోదీని మాల్దీవులకు రావాలని ఆహ్వానించారు. ఇండియా గోబ్యాక్ అన్నవారే ఇప్పుడు వెల్కమ్ చెబుతున్నారు. మోదీ తక్కువ మాట్లాడతారు.. ఎక్కువ పనిచేస్తారు. ఆయన వ్యూహాలు ఎవరికీ అంతుచిక్కవు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత అనేక దేశాలతో ఆయన సత్సంబంధాలు పెంచుకుంటున్నారు. ఈమేరకు పలు దేశాల్లో పర్యటిస్తున్నారు. తాజాగా చైనాకు చెక్ పెట్టేందుకే మోదీ మాల్దీవుల పర్యటన ఉన్నట్లు తెలుస్తోంది.

## దిగొస్తున్న బంగారం ధరలు

**హైదరాబాద్ :** మీరు బంగారం కొనాలనుకుంటున్నారా.? మరి ఇప్పుడు రేట్లు ఎలా ఉన్నాయో తెలుసా? ఈ ఏడాదిలో ఇప్పటివరకు పసిడి ధరలు భారీగా పెరిగిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత.. పలు దేశాలపై భారీగా దిగుమతులు సుంకాలు విధించడం సహా ఇతర కఠిన నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసిందే. దీనికి తోడు రష్యా- ఉక్రెయిన్, ఇరాన్- ఇజ్రాయెల్ వంటి దేశాల మధ్య యుద్ధ పరిస్థితులు కూడా అంతర్జాతీయంగా అనిశ్చితికి దారితీశాయి. దీంతో సురక్షిత పెట్టుబడి సాధనమైన బంగారంపై ఇన్వెస్టర్లు దృష్టి సారించి కొనుగోళ్లు జరపగా బంగారం ధరలు ఊహించని రీతిలో పెరుగుకుంటూ వచ్చాయి. ఈ క్రమంలోనే ఆల్ టైమ్ గరిష్ట స్థాయిల్ని నమోదు చేశాయి.ఇక గరిష్టాల నుంచి మళ్లీ తగ్గుతూ పెరుగుతూ వస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆగస్ట్ 1 డెడ్‌లైన్ సమీపిస్తున్న తరుణంలో ట్రంప్ నేతృత్వంలోని అమెరికా జపాన్‌తో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడం, యూరోపియన్ యూనియన్‌తోనూ డీల్‌కు దగ్గరి వరకు రావడం వంటి సానుకూల పరిస్థితుల నేపథ్యంలో బంగారం డిమాండ్ తగ్గి గత 2-3 రోజులుగా రేట్లు పతనం అవుతున్నాయి.ఇంటర్నేషనల్ మార్కెట్లో వరుసగా మూడో రోజు ధరలు దిగొచ్చాయి. 2 రోజుల కిందట స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు 3450 డాలర్ల స్థాయిలో ఉండగా.. ఇప్పుడు అది 3330 డాలర్ల స్థాయికి దిగొచ్చింది. ఇదే సమయంలో సిల్వర్ రేటు కూడా 38 డాలర్లకు తగ్గింది. ఇదే సమయంలో డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ. 86.50 వద్ద కొనసాగుతోంది.దేశీయంగా కూడా పసిడి ధరలు వరుసగా పతనం అవుతూ వస్తున్నాయి. హైదరాబాద్ నగరంలో ఈ ఒక్కరోజే 22 క్యారెట్స్ గోల్డ్ రేటు రూ. 450 పడిపోగా తులం ఇప్పుడు రూ. 92,100 స్థాయికి దిగొచ్చింది. దీనికి ముందటి రోజు కూడా భారీగా రూ. 1250 తగ్గింది. మరోవైపు 24 క్యారెట్లకు చెందిన స్వచ్ఛమైన బంగారం ధర రూ. 490 పడిపోవడంతో 10 గ్రాములకు ఇప్పుడు రూ. 1,00,480 కి దిగొచ్చింది. ఇది ముందటి రోజు రూ. 1360 పడిపోయింది. బంగారం రేట్లు తగ్గినా వెండి రేట్లు స్థిరంగానే ఉన్నాయి. హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం కేజీ సిల్వర్ రేటు రూ. 1.28 లక్షల వద్ద ఉంది. కిందటి రోజు ఇది రూ. 1000 తగ్గుముఖం పట్టింది. గోల్డ్, సిల్వర్ ధరలు ప్రాంతాల్ని బట్టి మారుతుంటాయని చెప్పొచ్చు.

## నిండుకుండలా మారిన ప్రాజెక్టులు

**హైదరాబాద్, నల్గొండ, మహబూబ్ నగర్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడన ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. శ్రీశైలం, నాగార్జున సాగర్ సహా వివిధ ప్రాజెక్టులలో నీటి మట్టాలు పెరుగుతున్నాయి.కర్ణాటకలోని జలాశయాల నుంచి నీటిని విడుదల చేస్తుండటంతో జూరాలకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రాజెక్టులోకి 80 వేల క్యూసెక్కుల నీరు వస్తుండగా, 7 గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయానికి భారీగా వరద కొనసాగుతుంది. ఇన్ ఫ్లో 1,49,526 క్యూసెక్కులుగా ఉంది. పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులుగా ఉంది. ప్రస్తుతం 882.80 అడుగులుగా ఉంది. శ్రీశైలం నుంచి నీటితో నాగార్జునసాగర్ నిండుకుండలా మారింది.ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 579 అడుగులుగా కొనసాగుతుంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.50 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి నిల్వ 279 టీఎంసీలుగా కొనసాగుతుంది. ఇన్ ఫ్లో 120635 క్యూసెక్కులు కాగా ఔట్ ఫ్లో 6598 క్యూసెకులుగా కొనసాగుతుంది. సాగర్ నుంచి కుడి కాలువ ద్వారా 511 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 3,972 క్యూసెక్కులు, ఎస్ఎల్బీసీ ద్వారా 1,800 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. నిర్మల్ జిల్లాలో ప్రధాన ప్రాజెక్టులో వరద నీరు ఆశించిన స్థాయిలో రాకపోవటంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నీటిమట్టం గత ఏడాది కంటే తక్కువగా నమోదు అవుతుంది. ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 10.91 అడుగులు(90) టీఎంసీలు కాగా ప్రస్తుతం 10.68(21) టీఎంసీలు మాత్రమే నీరు నిల్వ ఉంది. గత ఏడాది ఇదే సీజన్‌లో 10.71(29 టీఎంసీలు) నీరు నిల్వ ఉంది. గోదావరి పరిహాక ప్రాంతమైన మహారాష్ట్రలో భారీ వర్షాలు లేకపోవడంతో ప్రాజెక్టులోకి స్వల్పంగా 26.05 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 700 అడుగులు కాగా ప్రస్తుతం 695 అడుగులకు చేరుకుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పాలేరు, వైరా, కిన్నెరసాని, తాళి పేరు జలాశయాల్లో కి వరద నీరు వచ్చి చేరుతోంది. వైరా జలాశయం పూర్తిస్థాయికి మించి ప్రవహిస్తుంది, భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 22 అడుగులకు చేరుకుంది. సింగభూపాలెం చెరువు అలుగు పారుతుంది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలోని కిన్నెరసాని జలాశయం నుంచి 2 గేట్లుఎత్తి 8,000 క్యూసెక్కుల నీటిని బయటికి పంపనున్నట్లు జెన్కో అధికారులు ప్రకటించారు. జలాశయం పూర్తిస్థాయి సామర్థ్యం 407 అడుగులు కాగా, ప్రస్తుత జలాశయం నీటిమట్టం 404.40 అడుగులకు చేరుకుంది. చర్ల మండలంలోని తాళిపేరు ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టుకు 22, 992 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. దీంతో నీటిపారుదల శాఖ అధికారులు 7 గేట్లు ఎత్తి 24,905 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదులుతున్నారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం స్వల్పంగా పెరుగుతున్నది. గురువారం సాయంత్రం 20 అడుగులు ఉన్న గోదావరి నీటిమట్టం శుక్రవారం సాయంత్రం ఏడు గంటలకు 26 అడుగులకు చేరుకొని ఇంకా పెరుగుతూనే ఉన్నది. గోదావరి ఎగువన ఉన్న పరివాహక ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలు మూలంగా గోదావరి నీటిమట్టం పెరుగుతున్నది. భద్రాచలం వద్ద నీటిమట్టం 26 అడుగులకు చేరుకోవడంతో 9,32,288 క్యూసెక్కుల నీరు దిగువకు ప్రవహిస్తున్నది.

## సాగర్ కు భారీ వరద నీరు

**నల్గొండ** భారీ బహుళార్థ సార్థక ప్రాజెక్టు నాగార్జునసాగర్ నిండుకుండలా మారడానికి చేరువలో ఉంది. ఎగువనున్న.. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి దాదాపు లక్ష ఇరవై వేల క్యూసెక్కుల నీరు వస్తున్నడంతో.. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు గాను ప్రస్తుతం 581 అడుగులకు చేరింది. వరద ఉధృతి ఇలాగే కొనసాగితే.. మరో రెండు, మూడు రోజుల్లో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలకు నీటి విడుదలతో పాటు మెయిన్ పవర్ హౌస్ ద్వారా పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి జరగనుంది. ఇంకా, అదే రీతిలో ఇన్ఫ్లో కొనసాగితే సాగర్ డ్యామ్ క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని దిగవకు విడుదల చేసే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 285 టీఎంసీలకు చేరింది. దీంతో, సాగర్ ప్రధాన జల విద్యుత్ కేంద్రంతో పాటు కుడి ఎడమ కాలువలకు, హైదరాబాద్ తాగునీటి అవసరాల నిమిత్తం మొత్తంగా 31,851 క్యూసెక్కుల నీటిని బయటకు వదులుతున్నారు. ఎగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు కు కూడా జూరాల, సుంకేసుల జలాశయాల ద్వారా లక్ష 40వేల క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పతి చేస్తు 69వేల క్యూసెక్కు, క్రస్ట్ గేట్ల ద్వార మరో 54వేల క్యూసెక్కుల నీరు ఇంకొక విడుదల చేస్తున్నారు అలాగే శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడు ద్వారా మరో 30 వేల క్యూసెక్కుల నీటిని బయటకు వదులుతున్నారు..



# బలగం పిల్ల ఇక సోషల్ మీడియాలోనే

చైల్డ్ ఆర్టిస్ట్ గా ఎన్నో సినిమాల్లో నటించి అందర్నీ మెప్పించిన చిన్నది కావ్య కల్యాణ్ రామ్. కానీ హీరోయిన్ గా మాత్రం లక్కు కలసిరాలేదు. తెలుగు మూవీస్ లో చైల్డ్ ఆర్టిస్ట్ గా చేసి... హీరోయిన్లుగా స్థిరపడ్డవాళ్ళు చాలామంది ఉన్నారు. కానీ పాపం... కావ్యకి మాత్రం బ్యాడ్ టైమ్ నడుస్తోంది. మొదట మసూద సినిమాలో హీరోయిన్ గా కనిపించింది. తర్వాత బలగం సినిమాలో నటించింది. ఆ సినిమా హిట్టు కొట్టడంతో... కావ్యకు తిరుగులేదనుకున్నారు. కానీ ఉస్తాద్ మూవీ డిజాస్టర్ అవడంతో... ప్రస్తుతం కావ్య కల్యాణ్ రామ్ కి అవకాశాలు లేక గోళ్ళు గిల్లుకుంటోంది. ఖాళీ ఖాళీగా ఉండటం ఎందుకని, సోషల్ మీడియాలో ఖతర్నాక్ ఫోటోలు పెట్టుకుంటూ కాలక్షేపం చేస్తోంది.

# రీ ఎంట్రీ ఇస్తున్న ప్రేమదేశం హీరో

పలు కారణాల వల్ల సినిమాలకు దూరమైన ప్రేమదేశం హీరో అబ్బాస్ పదేళ్ళ తర్వాత కోలీవుడ్‌లోకి రీఎంట్రీ ఇస్తున్నారు. మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాష్ కుమార్ హీరోగా నటించే కొత్త సినిమాలో అబ్బాస్ ఒక కీ రోల్ చేయబోతున్నాడు. ఇంకా టైటిల్ ఖరారు చేయని ఈ సినిమా షూటింగ్ సంప్రదాయ పూజా కార్యక్రమంతో ప్రారంభమైంది. దర్శకుడు ప్రదీప్ రంగనాథన్ వద్ద అసిస్టెంట్‌గా పనిచేసిన రాజా ఈ సినిమా ద్వారా దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ సినిమాని బియాండ్ పిక్చర్స్ పతాకంపై జయవర్ధనన్ నిర్మిస్తున్నారు. దీంట్లో శ్రీ గౌరి ప్రియ హీరోయిన్. హాస్యం, కుటుంబ కథా చిత్రంగా తెరకెక్కిస్తున్నామని, 1990 - 2000 మధ్యకాలంలో పాపులర్‌గా హీరోగా గుర్తింపు పొందిన అబ్బాస్ ఈ చిత్రంలో ముఖ్య పాత్రను పోషిస్తున్నారని దర్శకనిర్మాతలు వెల్లడించారు. కొన్ని కారణాల వల్ల సినిమాలకు దూరమైన అబ్బాస్ ఒకప్పుడు అమ్మాయిలకు కలల రాకుమారుడుడు. అతని గ్లామర్ కి అమ్మాయిలు ఫిదా ఐపోయేవారు. ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా ఎక్కువే. 2015లో మలయాళం 'పచ్చ కల్లం' సినిమా చేసిన తర్వాత అయన పదేళ్లు గ్యాప్ తీసుకున్నారు. ఇప్పుడు రీ ఎంట్రీతో మల్లి తన సత్తా చాటడానికి సిద్ధం అవుతున్నారు.



# పవర్ ఫుల్ గా " వార్ 2 " ట్రైలర్ రిలీజ్ గూస్‌బంప్స్ తెప్పించే యాక్షన్ ఫీస్ట్



టాలీవుడ్ బాలీవుడ్ ఆడియన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న "వార్ 2" ట్రైలర్ రిలీజైంది. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, అలాగే బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ కాంబోలో వస్తున్న లేటెస్ట్ అవైటెడ్ మూవీ కావడంతో ఈ ట్రైలర్ పై చాలా హైప్ ఉంది. దానికి తగ్గట్టే రిలీజైన ఈ మూవీ ట్రైలర్ ఫ్యాన్స్ కు గూస్ బంప్స్ తెప్పించింది. గతంలో వచ్చిన టీజర్‌పై చాలా విమర్శలు రావడంతో సినిమా ఎలా ఉంటుందా ఏంటా అనే అనుమానులు చాలానే వచ్చాయి. ముఖ్యంగా హృతిక్ రోషన్‌కి ఎక్కువగా స్క్రీన్ స్పేస్ ఇచ్చారని.. ఎన్టీఆర్‌ని పెద్దగా చూపించలేదని తెలుగు ప్రేక్షకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే తాజాగా రిలీజైన ట్రైలర్‌తో ఆ విమర్శలకి ఫుల్ స్టాప్ పెట్టింది యష్ రాజ్ ఫిలిమ్స్. ఈ ట్రైలర్‌లో హృతిక్ రోషన్‌కి ధీటుగా ఎన్టీఆర్‌ని చూపించారు. ఎన్టీఆర్ మరోసారి సిక్స్ ప్యాక్ లుక్‌లో పవర్ ప్యాక్డ్‌గా కనిపించారు. ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్సుల్లో ఎన్టీఆర్ కనిపించిన తీరు ఫ్యాన్స్‌కి ఫుల్ ఫీస్ట్ ఇచ్చేలా కనిపిస్తుంది. ఫైటర్ జెట్స్‌లో కనిపించే సీక్వెన్స్ అదిరిపోయింది. టీజర్ వచ్చినప్పుడు కియారా అద్వానీ బికినీ సీన్ హైలెట్ అయింది. ఇక ఇందులో హృతిక్-కియారా మధ్య లిప్ లాక్ కూడా చూపించారు. అలాగే హృతిక్‌తో కియారా ఫైట్ సీన్ కూడా అదిరిపోయింది. ఓవరాల్‌గా ట్రైలర్ అయితే పైసా వసూల్ అనేలా ఉంది. ఎన్టీఆర్‌ని హృతిక్‌తో సమానంగా ట్రైలర్‌గా మ్యాచ్ చేయడం తారక్ ఫ్యాన్స్‌కి ఫుల్ బూస్ట్ ఇచ్చే విషయం. "వార్ 2" భారీ అంచనాల మధ్య ఈ ఏడాది ఆగస్టు 14న రిలీజ్ కాబోతుంది. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ 'వార్' సినిమాకు సీక్వెల్‌గా వస్తుంది. భారీ బడ్జెట్ తో ఆదిత్య చోప్రా ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

# వర్క్ లైఫ్ బ్యాలెన్స్ నమ్మను: తమన్నా

ఫిల్మ్ ఇండస్ట్రీలో వర్క్ లైఫ్ బ్యాలెన్స్ పై చాలారోజులుగా డిస్కషన్స్ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే చాలామంది సెలబ్రిటీలు దీని గురించి రకరకాలుగా మాట్లాడారు. ఇప్పుడు మిల్కీ బ్యూటీ తమన్నా వంతు వచ్చింది. వర్కింగ్ లైఫ్ గురించి ఈ బ్యూటీ కొన్ని ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేసింది. వర్క్ లైఫ్ బ్యాలెన్స్ ను తాను నమ్మనని, మనలో ఉండే ఇన్నర్ బ్యాలెన్స్ ను మాత్రమే తాను నమ్ముతానని చెబుతోంది అమ్మడు. అసలు వర్క్ లైఫ్ బ్యాలెన్స్ అనేది అబద్ధమనేది తన అభిప్రాయమని, మనం బ్యాలెన్స్ గా ఉంటే ఆ తర్వాత వర్క్, లైఫ్ బ్యాలెన్స్‌గా ఉంటాయని అంటోంది. దీపికా పడుకొణె స్పిరిట్ సినిమా నుంచి తప్పుకోవడానికి చెప్పిన ప్రధాన కారణం వర్క్ లైఫ్ బ్యాలెన్స్ అన్న విషయం తెలిసిందే. డైరెక్టర్ సందీప్ రెడ్డి దీపికాను 8 గంటలు వర్క్ చేయమని అడగ్గా దాన్ని ఆమె రిజెక్ట్ చేయడంతో ఫిల్మ్ ఇండస్ట్రీలో వర్కింగ్ అవర్స్ అనేది హాట్ టాపిక్ గా మారింది. ఇలాంటి టైమ్ లో తమన్నా ఈ కామెంట్స్ చేయడంతో అవి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.




# గ్లామర్ డోస్ పెంచిన కీర్తి సురేష్



ఈ తరం హీరోయిన్లలో కాస్త పద్ధతిగా కనిపించే హీరోయిన్లలో కీర్తి సురేష్ కూడా ఒకరు. అయితే ఇది గతం. ఇప్పుడు కీర్తి సురేష్ లో చాలా చేంజ్ కనిపిస్తోంది. ఈ రోజుల్లో పద్ధతిగా కనిపిస్తే అవకాశాలు రావనుకుందో ఏమో కానీ రూల్స్ బ్రేక్ చేసి రూటు మార్చింది. అది మ్యారేజ్ అయిన తర్వాత. చాలామంది హీరోయిన్లు పెళ్లి తర్వాత ట్రెడిషనల్ గా కనిపించడానికి ట్రై చేస్తారు. కానీ కీర్తి మాత్రం అందుకు రివర్స్ . డ్రెస్సింగ్ స్టైల్ మార్చేసింది. రొమాంటిక్ సీన్స్ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇస్తోంది. కీర్తి సురేష్ బాలీవుడ్ హీరో వరుణ్ ధావన్‌తో 'బేబీ జాన్" అనే హిందీ సినిమాలో హీరోయిన్‌గా చేసింది. ఈ సినిమాలో ఓ రేంజ్‌లో అందాలను ఆరబోసింది. అయినప్పటికీ బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా ఫ్లాప్‌గా నిలిచింది. అయినా తన జోరు తగ్గలేదు. పెళ్లి తర్వాత కీర్తి ఫుల్ జోష్‌లో కనిపిస్తోంది. వరుస సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా మారింది. ఇదే సమయంలో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన అప్డేట్స్ ఇస్తుంటుంది. వరుస ఫోటో షూట్స్‌తో మతిపోగొడుతోంది. ప్రస్తుతం కీర్తి గ్లామర్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# బాక్సాఫీస్‌పై విజృంభిస్తున్న వీరమల్లు



పవన్ కళ్యాణ్ వీరమల్లు ఆల్ టైం రికార్డ్ పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు' సరికొత్త చరిత్ర సృష్టించింది. వీరమల్లు కలెక్షన్స్ అద్భుతంగా ఉన్నాయని సినీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. పవన్ కళ్యాణ్ ఇంత గ్యాప్ తర్వాత సినిమా చేసినా తన బాక్సాఫీస్ స్టామినా చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. సనాతన ధర్మం నేపథ్యంలో సాగిన కథలోని భావోద్వేగాలు ప్రేక్షకులను అలరిస్తున్నాయి. థియేటర్స్ పవర్ స్టార్ నినాదాలతో మారుమ్రోగుతున్నాయి. పవన్ కళ్యాణ్ యాక్షన్, పెర్ఫార్మెన్స్ ప్రేక్షకులకు గూస్ బంప్స్ తెప్పించింది. మరోవైపు హరిహర వీరమల్లుపై నెగిటివ్ టాక్‌తో పాటు తెలుగు రాష్ట్రాల్లో జోరుగా వర్షాలు కురుస్తుండటంతో కొన్ని ఏరియాలలో ప్రభావం చూపుతోంది. అయినప్పటికీ పవన్ కళ్యాణ్ దానిని తట్టుకుని నిలబడుతూ బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతున్నాడు. పవన్ కళ్యాణ్ చేసిన మొదటి పాన్ ఇండియా మరియు పీరియాడిక్ మూవీ కాబట్టి.. టాక్ తో సంబంధం లేకుండా మొదటి రోజు మంచి ఓపెనింగ్స్ ను సొంతం చేసుకుంది. ఫస్ట్ డే కలెక్షన్స్ ను గమనిస్తే హరిహర వీరమల్లు' సినిమాకి రూ.120 కోట్ల థియేట్రికల్ బిజినెస్ జరిగింది. ఈ సినిమా బ్రేక్ ఈవెన్ కావాలంటే రూ.121 కోట్ల షేర్ ను రాబట్టాల్సి ఉంది. మొదటి రోజు రూ.41.83 కోట్ల షేర్ ను రాబట్టింది. గ్రాస్ పరంగా రూ.68.6 కోట్లు గ్రాస్ ను కొల్లగొట్టింది. బ్రేక్ ఈవెన్ కోసం రూ.79.17 కోట్ల షేర్ ను రాబట్టాల్సి ఉంది. రెండో రోజుకు కూడా అడ్వాన్స్ బుకింగ్స్ బాగానే ఉన్నట్లు టాక్. మరో వారం రోజులు పరిస్థితి ఇలాగే ఉంటే లాభాలు దాటిపోవడం పెద్ద కష్టం కాదనే టాక్ వినిపిస్తోంది.

# పూరీ- సేతుపతి మూవీ సెట్స్‌లో సెలబ్రేషన్స్



మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి, పూరీ జగన్నాథ్ కాంబోలో ఓ మూవీ తెరకెక్కబోతోన్న విషయం అందరికి తెలిసిందే. కొన్నాళ్లుగా పూరీ జగన్నాథ్ మంచి సక్సెస్ కోసం ఎంతో కష్టపడుతున్నాడు. ఇస్మార్ట్ శంకర్ తర్వాత పూరీ లిస్టులో ఒక్క హిట్ లేదు. దీంతో ఇప్పుడు విజయ్ సేతుపతితో కలిసి అదృష్టం పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యాడు. ఈ ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ వచ్చినప్పటి నుంచీ భారీ హైప్ అయితే క్రియేట్ అవుతోంది. గతంలో ఎన్నడూ లేని రీతిలో ఓ డిఫరెంట్ కాన్సెప్ట్‌తో మూవీని తెరకెక్కించనున్నట్లు ఇప్పటికే చాలా సందర్భాల్లో పూరి చెప్పుకొచ్చారు. ఈ సినిమాలో సంయుక్త మీనన్ హీరోయిన్ గా నటిస్తోంది. విజయ్ సేతుపతి లేటెస్ట్ మూవీ "తలైవన్ తలైవి (సర్ మేడం )" తమిళంలో విడుదలై మంచి పాజిటివ్ టాక్ పొందుతోంది. దీంతో హైదరాబాద్‌లో పూరి జగన్నాథ్, ఛార్మీ కౌర్ ఆధ్వర్యంలో బ్లాక్ బస్టర్ సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ వేడుకలో విజయ్ సేతుపతి సహా సినిమాకు సంబంధించిన టీం పాల్గొంది. ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇప్పటికే బ్లాక్ బస్టర్ వైబ్స్ వచ్చేశాయి. మక్కల్ సెల్వన్ మ్యాజిక్‌ను టీం ఎంజాయ్ చేశాం. ఇది ఓ అద్భుతమైన ప్రారంభం. సిల్వర్ స్క్రీన్‌పై చూసేందుకు ఉత్సాహంగా ఉంది అంటూ మేకర్స్ రాసుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అప్డేట్స్ కూడా త్వరలో బయటకొచ్చే అవకాశం ఉంది. ఈ మూవీతో పూరీ మంచి హిట్ కొడతాడని చాలా ఆశతో ఉన్నారు ఆయన అభిమానులు..

### హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై

# వేములవాడలో ఫిర్యాదు

**- సీఎం రేవంత్ రెడ్డి గౌరవాన్ని కించపరచేలా చేసిన వ్యాఖ్యలు - న్యాత నవీన్ ఆగ్రహం**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ యూత్ కాంగ్రెస్ వేములవాడ నియోజకవర్గం అధ్యక్షుడు న్యాత నవీన్ శనివారం వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో నాయకులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ, "ఒక ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న వ్యక్తి అసభ్యకర పదజాలంతో మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలను అవమానపరచడం. ప్రజల్లో ద్వేషం రెచ్చగొట్టే ఈ వ్యాఖ్యలపై పోలీస్ శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలి," అని డిమాండ్ చేశారు. వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్‌కు ఫిర్యాదు అందజేసిన అనంతరం, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్ల శ్రీనివాస్ ,యువజన కాంగ్రెస్ నాయకులు నక్క సాయి, గసికంటి అశోక్, సందెల శశికుమార్, షేక్ ఇర్ఫాన్, కాసర్ల భాస్కర్, ఎండి సాహిద్ పాషా, మల్లారం రాజేందర్, మ్యాదరీ జాన్సన్, అక్కి సునీల్, పసుల నరేష్, మల్యాల ఉదయ్, దయ్యాల జాన్, పసుల చందు ,సురుగు జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# గత మూడేళ్ళుగా పూర్తికాని రైల్వే ఓవర్ బ్రిడ్జీ పనులు

- **కాంట్రాక్టర్ నిర్లక్ష్యం-ప్రభుత్వ మౌనం-బాధితులు ప్రజలే..!**
- **గుంతలతో నిండిన రోడ్డు..ప్రమాదాలకు నెలవు**
- **వర్షాకాలంలో పాదచారుల నడక...! తారాస్థాయిలో అసహనం.!!**
- **యుద్ధప్రాతిపదికన రైల్వే ఓవర్ బ్రిడ్జీ పనులు చేపట్టి...పూర్తి చేయాలి.**
- **లేనియెడల తీవ్రస్థాయిలో ఆందోళనలు చేపడుతాం**
- **ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు : గజ్జెల లక్ష్మణ్ మాదిగ**





కరీంనగర్,(ప్రశ్న న్యూస్) కరీంనగర్–చొప్పదండి ప్రధాన రహదారిలో రైల్వే గేట్ వద్ద కొనసాగుతున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు నత్తనడకన సాగుతున్నాయి. గత మూడు సంవత్సరాలుగా పనులు పూర్తి కాకపోవడంతో ప్రతి రోజు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రత్యేకంగా వర్షం పడితే రోడ్డు పరిస్థితి దారుణంగా మారుతోంది. రహదారిలో పెద్ద గుంతలు ఏర్పడి,వాటిలో నిల్వైన నీటి కారణంగా వాహనాలు జారిపడే ప్రమాదం ఎక్కువవుతోంది. ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురై గాయపడుతున్న ఘటనలు తరచూ జరుగుతున్నాయి. పాదచారులు మురికినీటిలో నడుస్తూ తీవ్ర అసౌకర్యాన్ని అనుభవిస్తున్నారు. నిర్మాణ సంస్థ నిర్లక్ష్యం కారణంగా ఈ సమస్యలు మరింత పెరిగాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గజ్జెల లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ, "ప్రజలు ప్రతిరోజూ నంకయాతన అనుభవిస్తున్నారు. ప్రభుత్వం మౌనంగా ఉండడం వల్లనే సదరు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ బ్రిడ్జీ పనులు నత్తనడకన సాగుతున్నాయని ధ్వజమెత్తారు.ప్రధానంగా వర్షాకాలంలో పరిస్థితి మరీ దారుణంగా ఉంటుందని, బాధను అనుభవించేది ప్రజలే కదా... పాలకులకు పట్టింపు ఎందుకు ఉంటుందని ఆగ్రహం వ్యక్తంచేశారు.ఇప్పటికైనా యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి ఓవర్ బ్రిడ్జీ నిర్మాణ పనులు పూర్తిచేయకపోతే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తీవ్రస్థాయిలో ఉద్యమం చేపడతామని ప్రజల పక్షాన గజ్జెల లక్ష్మణ్ మాదిగ హెచ్చరించారు.వారి వెంట ఎమ్మార్పీఎస్ యూత్ అధ్యక్షులు దీకొండ కుమారస్వామి మాదిగ, ఉపాధ్యక్షుడు అంబాల రాజు మాదిగ, సోషల్ మీడియా కన్వీనర్ దీకొండ రాజబాబు మాదిగ ఉన్నారు.

# చెట్లే మానవ మనుగడకు జీవనాధారం

**- పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**
**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి : పి. నీరజ**
**- న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా "వన మహోత్సవం"**



వేములవాడ,(ప్రశ్న న్యూస్)"ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో ముఖ్యమైంది. పచ్చని చెట్లు మానవ జీవనానికి ఆధారం. చెట్లు నాటడం,వాటిని సంరక్షించడం మనందరి సామాజిక బాధ్యత" అని రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నీరజ అన్నారు.శనివారం వేములవాడ కోర్టు ప్రాంగణంలో న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా "వన మహోత్సవం"కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ,వేములవాడ సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి అజయ్ కుమార్ జాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ మాట్లాడుతూ "మొక్కలు కేవలం పచ్చదనం కోసం మాత్రమే కాదు, మన ఆరోగ్యం, భవిష్యత్తు తరాల కోసం అవసరం. పర్యావరణ సమతుల్యం కాపాడటానికి ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి పెంచాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏజీపీలు బొడ్డు ప్రశాంత్ కుమార్, పుప్పాల భాను కృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుండ రవి, కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షుడు కటకం జనార్ధన్, సీనియర్ న్యాయవాదులు గుడిసె సదానందం,పొత్తూరు అనిల్ కుమార్,పర్లపల్లి అంజయ్య,బొడ్డు గంగరాజు,సీనియర్ సివిల్ కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ కొట్టెపల్లి అంజయ్య, ఇట్టబోయిన మున్సిఫ్ కోర్టు సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు,మహిళా న్యాయవాదులు,తదితర కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-బోయినిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ : రాజా కుమార్ సూచనలు**




బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలంలోని ప్రజలు, రైతులు భారీ వర్షాల దృష్ట్యా జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని బోయినిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ రాజా కుమార్ తెలిపారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.వర్షాల సమయంలో అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు వెళ్లవద్దని సూచించిన ఎస్సై, ప్రత్యేకంగా పాఠశాలలకు వెళ్లే పిల్లల పట్ల తల్లిదండ్రులు మరింత జాగ్రత్త వహించాలని కోరారు.రైతులు కరెంటు బావుల వద్ద పనిచేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, వరద నీరు వెళ్లే ప్రదేశాలు,మ్యాన్‌హోల్స్ దగ్గరికి వెళ్లకూడదని హెచ్చరించారు. విద్యుత్ స్తంభాలు,చెట్లు పడిపోవడం వంటి ప్రమాదాల నుంచి దూరంగా ఉండాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో లేదా ఏదైనా సంఘటన జరిగిన సందర్భంలో వెంటనే 100 నంబర్ లేదా, 87126 56418నంబర్ కు గానీ సమాచారమివ్వాలని ఎస్సై రాజా కుమార్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మంద క్రిష్ణ మాదిగను సన్మానించిన ఎంఆర్ పిఎస్ నాయకులు



కూకట్ పల్లి (ప్రశ్నన్యూస్) అన్ని వర్గాలపేదల, దళితుల హక్కులకై నిరంతరం అలుపెరుగనిపోరాటం చేసి ఎస్సి వర్గీకరణ సాధించి పద్మశ్రీ పురస్కారానికి అర్హుడై రాష్ట్రపతి చేతులు మీదుగా అవార్డు అందుకున్న మంద క్రిష్ణ మాదిగ ను ఎం ఆర్ పి ఎస్ మాజీ యూత్ లీడర్ బుల్లెట్ రవి, అర్జున్, సీనియర్ బీసీ నాయకుడు తేల్ల హరికృష్ణ తో కలిసి లు ఘనంగా సన్మానించారు.శనివారం బిజెపి సీనియర్ నాయకుడు మాధవరం కాంతారావు బోయన్ పల్లి మల్లారెడ్డి గార్డెన్ లో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న మంద క్రిష్ణ మాదిగను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పిఅంబేద్కర్ విగ్రహం బహుకరించారు. కార్యక్రమం లో నజీర్, రహమాన్, శంకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వేధింపుల కేసులో జాప్యం తగదు



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మహిళలపై వేధింపుల కేసులను సామాజిక సమస్యగా చూసి త్వరగా పరిష్కరించాలని హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, విజయసేన్ రెడ్డిలు సూచించారు. అత్వేలి కోర్టు ప్రాంగణం నుంచి మేడ్చల్ కోర్టు ప్రాంగణంలోకి తరలించిన 8వ ఫస్ట్ క్లాస్ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్, 10వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు నూతన




భవనాలకు భవనాలకు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అరవింద్ కుమార్ షావిలి, జస్టిస్ విజయసేనారెడ్డిలు శంకుస్థాపన చేశారు. ఈ భవనాలను రూ. 90 లక్షలతో నిర్మించనున్నారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తులు మాట్లాడుతూ వేధింపులకు గురైన బాధితులను పలుమార్లు కోర్టులకు తిప్పకుండా వెంటనే కేసులను పరిష్కరించాలని న్యాయవాదులకు సూచించారు. సమాజంలో న్యాయవాద వృత్తి అత్యంత పవిత్రమైందని, దాన్ని సక్రమంగా నిర్వహించి గౌరవప్రదంగా జీవించాలన్నారు. న్యాయవాదులు చిత్తశుద్ధితో పనిచేస్తే కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులు తగ్గుతాయని పేర్కొన్నారు. యువ న్యాయవాదులు ప్రస్తుతం అందుబాటులోకి వచ్చారని, వారు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. బార్ అసోసియేషన్ కృషితో భవనాలు మేడ్చల్ ప్రాంగణంలోకి వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తి ఎస్ ఎన్ శ్రీదేవి, అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, కార్యదర్శి విజయ గోపాలరావు, ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్,

# రోడ్డు పై పెట్టిన పండ్ల షాపులను తొలగించిన మంథని పోలీస్ లు

**ప్రజలకు,వాహనదారులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు**
**మంథని ఏఎస్ఐ మల్లయ్య**



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని పట్టణంలోని ప్రధాన రహదారిని ఆక్రమించిన పండ్ల షాపులను మంథని ఏఎస్ఐ మల్లయ్య తొలగించారు.పట్టణంలోని ప్రధాన రహదారినీ ఆక్రమించడంతో పండ్ల షాపుల దగ్గరకు వచ్చే ప్రజలకు వాహనదారులకు ఇబ్బందిగా మారింది.పండ్ల వ్యాపారులకు పలు మార్లు మున్సిపల్ కమిషనర్ చెప్పిన కూడా వినకపోవడం.దీనికి తోడు పండ్ల షాపు యజమానులకు రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతో దర్జాగా ప్రధాన రహదారిని అనుకోని వ్యాపారం సాఫీగా కొనసాగిస్తున్నారు.తోపుడు బండ్లు తెచ్చి నడిరోడ్డు మీద పెట్టి అమ్ముతున్న కూడా పట్టణ అధికారులు పట్టించుకొనే వారె కరువయ్యారని పట్టణ వాసుల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి.దీని పై మంథని పోలీస్ లు స్పందించి ఏఎస్ఐ మల్లేశం షాపులన్నింటిని తొలగించి ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు.ప్రజలకు,వాహనదారులకు రోడ్డు పై ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏఎస్ఐ మల్లయ్య హెచ్చరించారు.

# మొబైల్, టీవీల వాడకం తగ్గించండి కంటి ఆరోగ్యంపై దృష్టి సారించండి

**-వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ : గడీల ప్రసాద్**
**-విద్యార్థుల తల్లిదండ్రులకు గడీల ప్రసాద్ సూచనలు**




వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలోని పాత మార్కెట్‌లో గల వివేకానంద పాఠశాలలో శనివారం విద్యార్థుల కంటి సమస్యల నివారణ,తల్లిదండ్రులకు సూచనల దిశగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో కంటి నిపుణులు విద్యార్థుల కంటి పరీక్షలు నిర్వహించి, సమస్యలున్న వారికి అవసరమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గడీల ప్రసాద్ మాట్లాడుతూ "చిన్న వయస్సులోనే పిల్లలు ఎక్కువ సేపు స్మార్ట్ మొబైల్,స్మార్ట్ టీవీలు చూడడం వల్ల కంటి సమస్యలు వస్తున్నాయని, తల్లిదండ్రులు పిల్లలపై కంటి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.అలాగే విద్యార్థులు డిజిటల్ పరికరాల వినియోగాన్ని తగ్గించి కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.ఈ శిబిరంలో పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా దాత్రిక రాధ కృష్ణ



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ పట్టణంలోని శ్రీ దాక్షాయని సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త, చైర్మన్ గా దాత్రిక రాధాకృష్ణను కొనసాగిస్తూ ఎండోమెంట్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. 2023లో దేవాదాయ శాఖ ఉత్తర్వుల ప్రకారం దాత్రిక రాధాకృష్ణను ఆలయ ధర్మకర్త, చైర్మన్ గా కొనసాగించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో శనివారం ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ ప్రణీత్, ఆలయ ఈవో కృష్ణమాచార్యులు మీడియాతో మాట్లాడుతూ.. శ్రీ ద్రాక్షాయని సమేత రామలింగేశ్వర దేవస్థాన ధర్మకర్తగా, చైర్మన్ గా దాత్రిక రాధాకృష్ణ కొనసాగుతారని వారు వెల్లడించారు. ఆలయానికి సంబంధించిన కార్యకలాపాలన్నీ దాత్రిక రాధాకృష్ణ ఆధ్వర్యంలో కొనసాగుతాయని తెలిపారు.

ఈ సందర్భంగా ఆలయ పూజారులు అయ్యప్ప, కార్తీక్ లు రాధాకృష్ణను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో దాత్రిక శ్రీనివాస్ మూర్తి ( బాబ్జీ), ఆలయ కమిటీ సభ్యులు రుద్ర జనార్ధన్, ఎం శ్రీనివాస్ చారి, తోట రాజు, ఏ శ్రీనివాస్ గౌడ్, ఆర్ సంతోష్ గౌడ్, కే నర్సింగరావు, జలంధర్ రెడ్డి, కార్తీక్, శివాజీ, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నీ అవినీతికి హద్దు లేదు

# నిన్ను ఆపే దమ్ము అధికారులకు లేదు

## ఇంజ భారీ తెగింపుకు కళ్లెం వేసే నాధుడు జిహెచ్ఎంసి లో లేడా.?

- జిహెచ్ఎంసి ఆఫీసులో మీడియాపై ఎదురుదాడి
- అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తే మీ అంతు చూస్తా అంటూ రెచ్చిపోయిన వైనం
- సర్కిల్ 18 టౌన్ ప్లానింగ్ ఏసిపి ఇంజ శ్రీనివాస్
- ప్రశ్నించే వాళ్ళంటే నాకు నచ్చరు నేను ఒక నియంతని నేనే రాజు నేనే మంత్రి ని నన్ను ఎవరు ఏం చేయలేరు.
- అక్రమ నిర్మాణాల సంగతి మీకెందుకు నాకు నచ్చితే కోలుస్తా లేకుంటే కూల్చను నాకు ఇష్టం వచ్చినట్టు చేసుకుంటా నన్ను మీరు ఏది అడగవద్దు అంటున్న ఇంజ శ్రీనివాస్
- ఎవ్వరికి ఏ సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. అక్రమ నిర్మాణాల గురించి ఉన్నతాధికారులందరికి తెలుసు.
- అక్రమ నిర్మాణాలను కూల్చను అంటే కూల్చను.. ఏం చేసుకుంటారో చేసుకోండి చూసుకుంటా..
- బరితెగించి మాట్లాడుతున్న సర్కిల్ -18 ఏసిపి ఇంజ శ్రీనివాస్... వెనుక ఉన్న ఆ ఉన్నత అధికారి ఎవరు.?



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్ )** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఖైరతాబాద్ జోనల్ సర్కిల్ -18 జూబ్లీహిల్స్ లో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ గత పది నెలలుగా అక్రమ నిర్మాణాలను పుట్టగొడుగుల పెంచి పోషించి అక్రమ నిర్మాణాలకు అనధికారిక సలహాదారుడుగా తనను తాను మలుచుకొని కోట్ల అవినీతి సొమ్మును వెనకేసుకొని ఇప్పుడు పత్రికలలో కథనాలు రావడంతో లంచాలు తీసుకున్నానని ఒప్పుకోలేక లంచాలు తిరిగి అక్రమ నిర్మాణదారులకు ఇవ్వలేక అక్రమ నిర్మాణాలను కాపాడలేక తీవ్రమైన ఒత్తిడిలో ఉన్న జిహెచ్ఎంసి సర్కిల్ 18 టౌన్ ప్లానింగ్ ఏసిపి ఇంజ శ్రీనివాస్ మీడియాపై ఎదురు దాడి చేయడమే శరణ్యం అనే విధంగా మారి శనివారం రోజున విజిటింగ్ అవర్స్ సమయం లో జిహెచ్ఎంసి ఖైరతాబాద్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ ముందే ఎదురు దాడి చేయడం ప్రారంభించాడు. శనివారం రోజు విస్టింగ్ అవర్స్ లో డిప్యూటీ కమిషనర్ సర్కిల్ 18 సమ్మయ్య ను మర్యాదపూర్వకంగా కలవడానికి వెళ్లిన విలేకరులకు డిప్యూటీ కమిషనర్ ఛాంబర్ లోనే జిహెచ్ఎంసి సర్కిల్ -18 అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఇంజా శ్రీనివాస్ అక్కడే తారస పడడంతో డిప్యూటీ కమిషనర్ ని పలకరించడంతోపాటు ఏసీపీని కూడా గౌరవంగా పలకరించాము.సర్కిల్ -18 లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వాటిని అరికట్టే దిశగా చర్యలు తీసుకోమని 30 అక్రమ నిర్మాణాల గురించి ఫిర్యాదు చేశామని వాటిపై యాక్షన్ ఏమన్నా తీసుకుంటున్నారా సార్ అని అడగటంతో పాటు విసిటింగ్ అవర్స్ లో ప్రజలకి అందుబాటులో ఉండట్లేదు కదా తమరు, విస్టింగ్ అవర్స్ లో అందుబాటులో ఉంటే బాగుంటుందని విజ్ఞప్తి చేస్తూ చాలా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి కదా అని వాటిని అరికట్టడానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా అని ప్రశ్నించారు.తాను ఒక ప్రభుత్వ ఉద్యోగి నన్న సంగతి మర్చిపోయి డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య ముందే డిసీ చాంబర్ లోనే నియంత లాగా వ్యవహరిస్తూ అక్రమ నిర్మాణాలపై ఏం చర్యలు తీసుకోను ఏం చేసుకుంటారో చేసుకోండి ఉన్నత అధికారులకు ఎవరికీ భయపడేది లేదు. నేను ఎవరికీ ఏం సమాధానం చెప్పను నాకు నచ్చిన వాళ్లకే సమాధానం చెప్తా నాకు నచ్చినట్టు చేస్తా నాకు కూల్చాలనిపిస్తే కూలుస్తా.. లేకపోతే కూల్చను.. నాకు రూల్స్ అంటూ లేవు సంవత్సరం,రెండు సంవత్సరాలైనా అక్రమ నిర్మాణాలని కాపాడుకుంటా నాకు ఇష్టం ఉంటే సీజ్ చేస్తా లేకపోతే చెయ్యను అంటూ మీడియా ముందే ఇష్టం వచ్చినట్టు వీరంగం సృష్టించిన సర్కిల్ -18 ఏసిపి ఇంజా శ్రీనివాస్ మీడియా ప్రతినిధులకే ఈ పరిస్థితి ఎదురు అయితే సామాన్యుల పరిస్థితి సర్కిల్ -18 లో ఎలా ఉంటుందో.? జోనల్ కమిషనర్, సిసిపి, జిహెచ్ఎంసి కమిషనర్ అర్థం చేసుకోవాలి.అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోమని అడిగే హక్కు మీకు లేదు ఎవరికి అడిగే హక్కు లేదు అంటూ సమాధానం చెప్పకుండా ఖైరతాబాద్ మున్సిపల్ కార్యాలయం తన ప్రైవేట్ ఆస్తి అన్న విధంగా నియంతలాగా సమాధానాలు చెప్పుకుంటూ అక్రమ నిర్మాణాలపై ఎటువంటి చర్యలు తీసుకోను అనే విధంగా నాన హడావుడి చేసి మీడియా ప్రతినిధులనే భయభ్రాంతులకు గురి చేసే విధంగా వ్యవహరించి పొంతన లేని సమాధానాలు చెప్పుకుంటూ అక్రమ నిర్మాణాలను పెంచి పోషిస్తున్నారు. జిహెచ్ఎంసిలోని ఉన్నతాధికారులు నన్ను ఎవరు ఏం చేయలేరు అన్నట్టు ఎవడికి చెప్పుకుంటారో చెప్పుకోండి. ఏం రాసుకుంటారో రాసుకోండి. అక్రమ నిర్మాణాలపై నేను ఎటువంటి చర్యలు తీసుకోను ఒకవేళ తీసుకున్న నాకు ఎవడికి సమాచారం చెప్పాల్సిన అవసరం లేదు. నాకు అనుకూలంగా ఉండే వ్యక్తులకి మాత్రమే ఏదైనా సమాచారం చెప్తా.. అక్రమ నిర్మాణాలపై నన్నెవరైనా ప్రశ్నిస్తే వురుకునే ప్రసక్తే లేదంటూ బూతులు మాట్లాడుతూ ప్రశ్నించిన జనం సాక్షి విలేఖరి కి తనతో పాటు ఉన్న మిగిలిన రిపోర్టర్లకు హెచ్చరించే విధంగా ప్రవర్తిస్తూ వీడియో రికార్డింగ్ చేసుకుంటే చేసుకోండి ఉన్నత అధికారులకు పంపిస్తే పంపించుకోండి. నన్ను ఏ ఉన్నతాధికారి ఏం చేయలేడు. జిహెచ్ఎంసి లో ఉన్న అందరూ ఉన్నత అధికారులకి అక్రమ నిర్మాణాల గురించి తెలుసు నన్ను ఎవరు ఏం చేయలేరు. అంటూ అక్కడి నుంచి హడావుడిగా వెళ్లిపోయారు. జిహెచ్ఎంసి లోని 30 సర్కిల్ లలో ఏ అసిస్టెంట్ సిటీ ప్లానర్ కి లేని ప్రత్యేక వెసులుబాట్లు ఈ ఏసీపీ కి ఏమైనా ఉన్నాయా.? ఎవరు ప్రశ్నించిన వారిపై తిరగబడి బూతులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారు. ఇప్పటికైన జిహెచ్ఎంసి లోని ఉన్నతాధికారులు స్పందించి ఈ విషయంపై స్పష్టత ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు విలేకరులు కోరుతున్నారు.

# కేసీఆర్ పాలన స్వర్ణయుగం

## కాంగ్రెస్ కుట్రలను అర్థం చేసుకోవాలన్న కేటీఆర్



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్ )** మాజీ సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం స్వర్ణ యుగాన్ని చూసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సంక్షేమంలో దూసుకుపోయిందని చెప్పారు. రైతుబంధు రూపంలో 73 వేల కోట్లు రైతులకు అందించిన ఘనత బీఆర్ఎస్ సర్కారుదేనని తెలిపారు. హైదరాబాద్ బీఆర్ఎస్వీ రాష్ట్ర స్థాయి సదస్సుకు కేటీఆర్ హాజరయ్యారు. తెలంగాణ కోసం ప్రతి యూనివర్సిటీలో విద్యార్థులు చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తెలంగాణ కోసం ఎంతోమంది అమరులయ్యారని చెప్పారు. స్వరాష్ట్రం వచ్చాక కేసీఆర్ అద్భుతంగా పరిపాలించారని తెలిపారు. కానీ ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నోటికొచ్చినట్లు హామీలు ఇస్తూ.. జనాలను ఏమార్చుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. అధికారం కోసం కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 25 లక్షల కౌలు రైతులకు రైతుబంధు ఇస్తామని నమ్మించారని చెప్పారు. చివరికి అన్ని హామీలు ఎగ్గొట్టి జనాలను మోసం చేశారని ఫైరయ్యారు. కాంగ్రెస్ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు.

# వరంగల్‌ను రెండో రాజధానిగా చేద్దాం


## మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్ )**తెలంగాణ రాష్ట్రానికి వరంగల్ ను రెండో రాజధానిగా మారుద్దామని మంత్రి కొండా సురేఖ అన్నారు. జిల్లా అభివృద్ధికి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష సమావేశంలో సురేఖ ఈ కామెంట్స్ చేశారు. నగరాభివృద్ధి, వరంగల్ ఎయిర్ పోర్ట్, మెగా టెక్స్ టైల్ పార్క్, రైల్వే తదితర అంశాలపై రివ్యూ జరిపారు. వరంగల్ నగర అభివృద్ధికి సర్కారు అత్యంత ప్రాధాన్యమిస్తోందని సురేఖ అన్నారు. ఇక్కడి ప్రజల చిరకాల కోరిక మామునూరు ఎయిర్ పోర్ట్ అని.. అది త్వరలోనే సాకారం కాబోతోందని తెలిపారు. భూసేకరణకు ఇబ్బందులు లేకుండా నిధులు విడుదల చేసినట్టు చెప్పారు. ఈ ఫండ్స్ కేటాయించినం సీఎం రేవంత్ రెడ్డికి కొండా సురేఖ ధన్యవాదాలు తెలియజేశారు. విమానాశ్రయానికి అవసరమైన పనులపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.

# జస్ట్ మిస్ అయింది

## ఆకాశంలో దగ్గరగా వచ్చిన రెండు ఫ్లైట్లు



**కాలిఫోర్నియా ( ప్రశ్న న్యూస్ ):** కాలిఫోర్నియాలోని బర్బ్యాంక్ నుంచి స్టార్ట్ అయిన సౌత్ వెస్ట్ ఎయిర్‌లైన్స్ విమానానికి పెను ప్రమాదం తప్పింది. అది వేల అడుగుల ఎత్తులో ఉండగా మరో విమానాన్ని ఢీ కొనబోయింది. దీన్ని గమనించిన పైలట్ అలర్ట్ అయ్యారు. ఫ్లైట్ ను దాదాపు 500 అడుగుల కిందకు దించారు. దీంతో, భారీ క్రాష్ మిస్ అయింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. హాకర్ హంటర్ అనే యూకే ఫైటర్ జెట్ 14 వేల 653 అడుగుల ఎత్తులో ప్రయాణిస్తోంది. అదే టైంలో సౌత్ వెస్ట్ విమానం దాదాపుగా అంతే ఎత్తులో ఉంది. రెండు విమానాలూ దగ్గరగా రావడంతో ఎయిర్ ట్రాఫిక్ అలర్ట్, కొలిజన్ అవాయిడెన్స్ సిస్టమ్ ద్వారా హెచ్చరికలు ఇష్యూ అయ్యాయి. దీంతో వేగంగా స్పందించిన పైలట్ విమానాన్ని కిందకు దించారు. ఆ టైంలో ఫ్లైట్ కుదుపులకు గురైంది. అందులో గందరగోళం చెలరేగింది. విమానంలోని ఇద్దరు ప్యాసింజర్లు గాయపడ్డారు. కొద్దిసేపటి తర్వాత ఆ విమనాన్ని లాస్ వెగాస్‌లో సేఫ్ గా ల్యాండ్ చేశారు.

# కూరగాయల మార్కెట్లో కానరాని ఖరీద్దార్లు

## ముసురుకు మసకబారిన కూరగాయల వ్యాపారం

- గట్టి వానకు కూరగాయల దందా ధమాల్..
- సిటీలో ఎడతెరిపి లేని వర్షం,రైతన్న పంట పెంటపాలు.?
- ఉదయం నుంచి ఏఎంసీలో గిరాకీ లేక గరమైన ఏజెంట్లు
- ధర తక్కువతో దందా క్లోజ్ చేద్దామన్నా, దంచుతున్న వానకు ఖరీదుదార్లు కానోస్తాలే మార్కెట్లో
- బోయిన్ పల్లి మార్కెట్ కి భారీగా తరలివచ్చిన కూరగాయలు, వ్యాపారం లేక బేజారు అవుతున్న వ్యాపారస్తులు
- జడివానలో దందా,గిరాకీ లేక అప్పులు కట్టలేక పరిషాన్ అవుతున్న కమీషన్ దార్లు







**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నగరం తడిసి ముద్దయింది.రెండు రోజులుగా ముసురుకు సిటీ ప్రజల అవస్థలు వర్ణనాతీతం.ఎడతెరిపిలేకుండా పడుతున్న వానకు చిన్నపాటి వ్యాపారం చేసుకునే వారి ఇబ్బందులు చెప్పనక్కర్లేదు.ప్రకృతిలో చోటు చేసుకునే మార్పుల వల్ల ఎక్కువగా నష్టపోయేది "రైతన్న".అతివృష్టి అనావృష్టి ఏర్పడితే అన్నదాత కంట్లో కన్నీళ్లే.ఐదు రోజుల క్రితం దంచికొట్టిన వానకు నగరంలో రోడ్లన్నీ జలమయం.రాకపోకలకు వాన అంతరాయంగా మారింది.ఇదిలా ఉంటే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో రెండు రోజుల నుంచి కురుస్తున్న ముసురికి వ్యాపారం లేక కమీషన్ ఏజెంట్లు అవస్థలు పడుతున్నారు.పాపం రైతన్న కాయకష్టం చేసి కూరగాయలను మార్కెట్ కి తరలిస్తే 2 దినాల నుంచి గిరాకీ లేక గింజుకుంటున్నా ఏజెంట్లు.నిన్న బోయిన్ పల్లి మార్కెట్ లో వీక్ ఎండ్ కావడంతో సుమారు "24"వేల టన్నుల కూరగాయలు మార్కెట్ కి దిగుమతి కాగ దాంట్లో సగం కూడా వ్యాపారం చేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వ్యాపారస్తులు.నిత్యం బోయిన్ పల్లి మార్కెట్ కి సుమారు "25"వేల టన్నుల కూరగాయలు దిగుమతి అవుతున్నాయి,అయిన కూడా ఒకే రోజులో మార్కెట్ ఖాళీ అవుతుంది.కానీ గడిచిన ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో అయోమయంలో మార్కెట్ వర్గాలు.సగటున రోజుకు కమీషన్ దార్లుమూడు నుంచి ఎనిమిది లక్షల రూపాయలు వ్యాపార లావాదేవీలు నిర్వహించడం సర్వసాధారణం.కానీ గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలతో అయోమయంలో మార్కెట్ వర్గాలు. వానలో తడిస్తే అంతే సంగతులు:వర్షంలో చెడిపోయే కూరగాయలు కాలిఫ్లవర్,షామగడ్డ,ఆలుగడ్డ, క్యారెట్, బీన్స్, కాకరకాయ, బీట్ రూట్, కందా,బెండకాయ, ఉల్లిపాయలు,అల్లం వెల్లుల్లి తదితర కూరగాయలు వానకు తడిస్తే ఫంగస్ తో చెడిపోయే అవకాశం లేకపోలేదు. మరికొన్ని అయితే రెండు మూడు రోజుల్లో పెంటపాలు అవుతాయి.

### తడిసినా నిల్వ ఉండే కూరగాయలు..

ఎంతటి భారీ వర్షాలు నమోదు అయినా చెడిపోని కూరగాయలు సొరకాయ,టామాటో, దొండకాయ,అరటి కాయ, మునకాళ్లు,నిమ్మకాయలు, పచ్చిమిర్చి,(సన్నాలు,లావులు) వంకాయలు,కీరా,క్యాబేజీ, గోరుచిక్కుడు,చిక్కుడుకాయ, ముల్లంగి తదితర కూరగాయలు ఐదు రోజుల పాటు నిల్వ ఉండే అవకాశం ఉంది.

### లక్షలతో వ్యాపారం,లక్ష్యం చేరని కళ..

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు "175"షాపులకు లైసెన్సు లు జారీ చేశారు.మోండా మార్కెట్ నుంచి వీడిపోయిన తర్వాత బోయిన్ పల్లి మార్కెట్ గా రూపాంతరం చెందిన మార్కెట్.2001 డిసెంబర్ 20న "23"ఎకరాల విస్తీర్ణంలో ఉన్న మార్కెట్లో కూరగాయల వ్యాపార లావాదేవీలు జరుగుతున్నాయి.నాలుగు, ఐదు దశాబ్దాలుగా కూరగాయల వ్యాపారంలో ఆరితేరిన కమీషన్ దార్లు. వారసత్వపు దందాలకు చెక్ పెట్టిన వారసులు.చెసేది ఏమి లేక మార్కెటింగ్ శాఖ కేటాయించిన దుకాణం చట్టంలో ఉన్న లోసుగులఆధారంగా విక్రయాలకు పాల్పడుతున్నారు.కొన్నవాళ్లు వ్యాపారం రాక కిరాయిలకు పెద్ద పీఠం వేయడంతో అక్రమాలకు అడ్డాగా మార్కెట్ మారిందని చెప్పకనే చెబుతోంది కొన్ని దివాలా తీసిన షాపుల వ్యవహారం.మరి కొన్ని అయితే మరి దారుణం,అవి ఏమిటంటే అన్నదాతలకే కంట్లో కారం కొడుతున్న కన్నింగ్ గాండ్లు.ఉదాహరణకు: బోయిన్ పల్లి మార్కెట్ లో ఉన్న రెండు, మూడు దుకాణాలకు రైతులఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ నోటిసులు జారీ చేసిన దాఖలాలు లేకపోలేదు.అయిన కూడా అంతర్గతంగా చర్చించుకొని సమస్యలను పరిష్కరించుకుంటున్న వ్యాపారస్తులు.మరి కొందరు అయితే వ్యాపారం అనుభవం లేకున్నా అప్పులు చేసి, సొంతుర్లో చిరాస్థులు అమ్ముకొని కూరగాయల వ్యాపారంలో నష్టాలను చవి చూస్తున్నారు.ఇదాంతా మార్కెట్లో షాపు యజమాని వద్ద గుమాస్తాగా విధులు నిర్వహించిన వారే,మార్కెట్లో సొంతంగా వ్యాపారం మొదలుపెట్టి అప్పుల పాలై, మార్కెట్ కి చెడ్డ పేరుని తెస్తూ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖకు కీర్తి ప్రతిష్టలు దిగజారే విధంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నిద్ర లేచి చర్యలు చేపడుతే "రైతన్నకు" న్యాయం, మార్కెట్ కి గౌరవం ఉంటుందని మార్కెట్ వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588